# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com September - October 2011




Save the date January 22, 2012 for TFAS Sankranthi Program. Venue will be announced shortly.

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

Madhavi V. Kadiyala DDS & Associates

## General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**

609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**

609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM
LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH
AGE GROUPS : 8 YEARS & ABOVE

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

16 St. James Street, Monroe Twp, NJ 08831

# తెలుగు జ్యోతి

సంపుటి: 28 సంచిక: 5

సెప్టెంబరు – అక్టోబరు 2011



**Board of Trustees**
**April 2010 – March 2012**

**President**
***Anand Paluri***
16 St. James Street
Monroe Twp, NJ 08831
(732) 656-1913
president@tfas.net

**Vice-President**
***Girija Kolluri***
4 Stonemeadow Ct
Plainsboro, NJ 08536
(609) 799-6303
vicepresident@tfas.net

**Secretary**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Usha Akella***
(908) 203-1060
events@tfas.net

**Youth Services**
***Bindu Madiraju***
(732) 609-1836
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Anantha Sudhaker Uppala***
(908) 251-5330
info@tfas.net

**Community Affairs**
***Jayanarayana Kureti***
(919) 667-8040
community@tfas.net

**Advisors**
***Dr. Satyaveni Rao***
***Mr. Damodar Gedala***
***Dr. Murty Bhavaraju***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com

**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.

**Members of the Editorial Committee:** Jayanarayana Kureti


## మామాట

1984 నుంచి జీవిత సభ్యులకు తెలుగు జ్యోతి పంపబడుతోంది ప్రతియేడు వారు ఇచ్చిన 100-150 డాలర్ల సభ్యత్వంతో. ఒకప్పుడు మనకు వచ్చిన advertisement donations తెలుగు జ్యోతి ఖర్చులకు సరిపోయేవి. ఇప్పుడు donations తగ్గాయి, ఖర్చులు పెరిగాయి. వచ్చేది $4,000, ఖర్చు $12,000. సంవత్సరానికి ఆరు సంచికలు 850 సభ్యులకు పంపుతాం. ఇమెయిల్లో పంపుతే ఖర్చు లేదుకదా అంటారు కొందరు. చేతితో పట్టుకుని చదువుకునే తెలుగు జ్యోతి కావాలని అంటారు మరికొందరు. తెలుగు కళా సమితి కార్యవర్గం, తెలుగు జ్యోతి సంపాదక వర్గం ఆలోచిస్తున్నాం ఈ సమస్యకి పరిష్కారం. మీ సలహాలు కూడా పంపండి. మీకు ఇమెయిల్లో పంపుతే చాలు అనుకుంటే మాకు తప్పక తెలియచేయండి.

తెలుగు కళా సమితి విషయాలు, దీపావళి కార్యక్రమం గురించి 5-6 పేజీలలో చదవండి. కొన్ని ఫోటోలు ఈ సంచికలోను, మరెన్నో ఫోటోలు TFAS Website మీదచూడండి.

దీపావళి సాహిత్య కార్యక్రమంలో శ్రీ గోటేటి శ్రీరామా రావుగారు, "ప్రముఖాంధ్ర" సంపాదకులు, 'తెలుగుకు వెలుగు చూపించండి' అంటూ, ఎన్నో దేశాలలో తెలుగు భాషకు జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. ముప్పై పైన సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని అనేక ప్రశ్నలు అడిగారు. ఇటువంటి కార్యక్రమాలలో మీకు ఆసక్తి ఉంటే మాకు తెలపండి. రెండు నెలలకొకసారి బ్రిడ్జి వాటర్ టెంపుల్ లో జరిగే సాహిత్య సమావేశాలలో పాల్గొనవచ్చు. మీరు వ్రాసిన కథలు , కవితలు చదవొచ్చు. ఈ సంవత్సరం

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Anand Paluri | 5 |
| TFAS News/Accounts | 6 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 7 |
| అమెరికా అందాలు - కొల్లి సూర్యనారాయణ | 11 |
| మొగలిరేకులు - రాధిక | 13 |
| ఉపయోగం - నోరి రాధిక | 17 |
| బతుకు కలేజా! - నిడదవోలు మాలతి | 21 |
| గోడ– గొడవ - జొన్నలగడ్డ శ్యామల | 23 |
| ముగ్గురమ్మలు - నెల్లుట్ల నవీన్ చంద్ర | 25 |
| పిబరే రామ రసం - లలిత | 26 |
| ముళ్ళపూడి వారి "కానుక" - డా. వైదేహి శశిధర్ | 28 |
| పలనాడు వెలలేని మాగాణిరా - సి. ఎస్. రావ్ | 31 |
| Dance Traditions of Andhra' by Dr. Arudra Foreword by Dr. Padma Subrahmanyam | 35 |


**Cover**: **బ్రహ్మ కడిగిన పాదము - శీ తురగా చలం**

మొదటి సంచిక తో ప్రారంభించి తెలుగు జ్యోతి ని పూర్తిగా Soft copy గా తయారు చేస్తున్న పేరి దివాకర్ గారికి మన అందరి తరఫున ధన్యవాదాలు. అంటే మనం కొంచెం ఆలస్యంగా ఇరవై ఒకటవ శతాబ్దంలోకి వచ్చాం అన్నమాట. తెలుగు జ్యోతిని ఇమెయిల్లో పంపాలనుకుంటే మనం తయారుగా ఉన్నాం.

**- భావరాజు మూర్తి**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.




**Asalatha "Asha" Vikuntam**
Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**



తెలుగు కళాసమితి సభ్యులకు మరియు మిత్రులకు నా నమస్కారములు. మీఅందరికీ దసరా / దీపావళి శుభాకాంక్షలు. As you might have noticed, most of the President's messages I have written for the Telugu Jyothi start with a remark on weather. So the Mother Nature decided to reciprocate by showing up in full force to all of the TFAS functions we have conducted over the past year and a half. We had rain, we had snow, we had hot weather, and we had cold weather on the days of TFAS events. This Deepavali function on October 29th was no exception; as a matter of fact, Mother Nature made history by dumping over 6-inches of snow in October, which is first time in the history since the records were kept. What was amazing to me and to those who saw the event was the number of people who braved the weather and came to the event. This is a true testimony of the audience TFAS has and the quality of programs we conduct. My heartfelt thanks to each and every one of you who came to the event and hats off to your dedication.

Generally, we have most of the TFAS events down to a system and when everyone does their job effectively, the events run smoothly. However, this Deepavali event was particularly challenging for me on several fronts and gave me heartburn and nightmares. Coordination with artist from India is becoming increasingly challenging as their schedules change at a moment's notice. As the artists reputation increases so does their expectations on how we should compensate them. There is a line of thought that we don't need movie artists since we have sufficient local talent. Generally, that caters only to one segment of the audience. I believe that we need to embrace audience with all tastes and provide entertainment to all. The Deepavali function we conducted this year, on October 29th (yes the day of the snow storm), had singing, dancing, comedy, skits, mimicry, a reality show and performances by local talent.

The morning weather forecast on the day of the event only called for dusting to couple of inches of snow. I tried contacting the venue staff and was unable to reach them until noon, at which time snow was coming hard. I went to the venue and spoke to them regarding changing the date and given that their staff was already there they could not reschedule and make additional payments to the staff. I contacted the food vendor who also indicated that he will not be able change the date as food preparations were completed. I then made sure that the school parking lot and walkways are properly ploughed and posted a note on the web that the program was still on, with forecasters predicting the snow to stop and may even change to rain. All in all, it was an experience many of us will remember for a long time. We have been typically averaging about 1,200 people at each of our major events and we had about 700 people at Deepavali despite of the bad weather. However, we could not scale down our expenses to account for the reduced crowd but made every effort to minimize costs.

Being a community organization based in New Jersey, which is the focal point of the Telugu Community in USA, we have come to enjoy many organizations having events regularly here. If you walk into the Royal Albert Palace on any given weekend, there is very high likelihood that you will see a Telugu event underway. Many of these events have national and international sponsors and as such provide free admission and serve food and entertainment. TFAS is a community based non-profit organization that relies on its members and local community leaders to support its events. We have several events during the year unlike the other organizations. The reason for making this comparison is that some people in New Jersey have come to expect free programs and are reluctant to pay even $15 or $20 for TFAS events. I hope you understand what TFAS stands for; a nonprofit, nonpolitical, and nonreligious organization formed to promote our culture arts and heritage in USA.

TFAS has worked closely with many of the national organizations, as deemed appropriate. For the first time in the history of Telugu Community, representatives from ATA, NATA, NATS and TANA joined TFAS in felicitating the talented musician and recent Nandi award winner Chakri during the Deepavali function. My special thanks go to the North America Telugu Society (NATS) for their continued generous support to TFAS. Even in the inclement weather, the State Democratic Committee Chairperson and Deputy Speaker of the State Assembly, Assemblyman John Wisniewski from Sayreville came to the TFAS Deepavali function and wished everyone a Happy Diwali.

I do want to take a moment to thank the volunteers for their hard work, sponsors for their generous support and my Executive Committee's dedication for making this event a success. We have to love the children who pushed their parents to take them to the TFAS Deepavali function, whether it is to perform or receive the well deserved prizes they won in the competitions. It should be noted that over 275 children participated in TFAS Deepavali competitions conducted on October 15th.

We continue to think outside of the box to bring new and innovative programs to the audiences. As it has become a tradition, TFAS is partnering with Vegesna Foundation in conducting Ghantasala and Balu Madhura Geethalu, a Live Concert by Top Singers from USA and Andhra Pradesh at the Shri Krishna Vrundavana Temple, 215 May St, Edison, NJ, on Sunday, November 13th, 2011 from 4 PM to 8 PM. The admission to this event is free. I am looking forward to seeing you at our next program.

Please visit www.tfas.net and continue to look for our upcoming programs. I am looking forward to your continued support in making TFAS the Organization of choice for Telugu people. Until next time

Your TFAS President **- Anand Paluri**

"మా నాన్నగారి మరణ ధ్రువ పత్రం ఇస్తే కానీ మా అమ్మకు పెన్షన్ ఇవ్వరట. అదేదో ఇచ్చి పుణ్యం కట్టుకోండి డాక్టర్ గారు. "ఓ.. అలాగా... దానికేం భాగ్యం.... ఇంతకీ మీ నాన్న గార్కి చికిత్స చేసిన డాక్టరెవరు? "ఆయన అదృష్టవంతులండి.. ఏ డాక్టర్ ట్రీట్ చెయ్యలేదండీ... ఆయనంతట ఆయనే పోయారు...."

## TFAS News

Telugu Kala Samithi, (TFAS) based in New Jersey successfully conducted its annual Deepavali celebrations on October 29th at the East Brunswick Middle School under able and outstanding guidance of leadership of our President Anand Paluri.

The program started with singing and dancing by local youngsters, who have shown their talent in classical, semi classical, folk and movie singing and dancing. Each of the local dance schools was given an opportunity to showcase the achievements of their students. The evening included prize distributions for TFAS music, singing, and Tennis competitions conducted on October 15.

The evening prime program included "TFAS Modern Maha Lakshmi" (concept designed by our Youth Chair Bindu Madiraju and Secretary Manju Bhargava) competition. Fifteen Maha Laksmis participated in the program. The four finalists and the winner were rewarded for their talent. This item was anchored by the Tollywood actor and comedian Uthej. Dancing, mimicry and comedy skits by Jetendra and Uthej made the audience spellbound. The program was further enhanced by participation of the recent Nandi Award winner and renowned musician of Telugu cinema Chakri, as well as the winner of the Super Signers competition Ms. SaiSilpa and playback signer Adharshini.

Registration and Vendor support was provided by Suresh Makum and Vasant Naidu, while the stage activities were effectively coordinated by our Annual Events Chair Usha Akella, and Vice President Girija Kolluri . Our IT Chair Sudhaker Uppala coordinated the literary meet that included "Teluguku Velugu Chupinchandi", a talk by Sri Goteti Sri Ramarao garu. While the program started a few minutes late, it was concluded on time with vote of thanks from TFAS Secretary Manju Bhargava.

TFAS EC would like to thank all the volunteers have done a tremendous job to make this program a success. We also thank all our sponsors for their support. Photos of this event have been posted on our website www.tfas.net

**- Manju Bhargava**

| TFAS 2011 Deepavali Accounts | |
|---|---|
| **Donations:** | |
| Competitions | $2,117.00 |
| Deepavali event | $15,491.00 |
| **Total Donations** | **$17,608.00** |
| **Expenses:** | |
| School Rent | $6,042.00 |
| Food | $3,500.00 |
| Artists - airfare, hotel | $7,120.57 |
| Artists - payments | $4,766.00 |
| Sound | $650.00 |
| Trophies | $826.00 |
| Misc. (decorations, supplies..) | $1,664.88 |
| **Total Expenses** | **$24,569.45** |
| Net Loss as of 11/3/11 | -$6,961.45 |
| Pledges/Sponsors | $2,087.50 |
| Tickets unpaid, did not attend | |
| (Goal to collect 75%) | $2,670.00 |
| **Expected Loss** | **-$2,203.95** |

Dear TFAS Members: If you have reserved tickets to attend the October 29th Deepavali event and did not pay ahead, please do consider paying the pledged amount by sending a check payable to TFAS and mail to Treasurer TFAS, 13 Alexis Lane, Edison, NJ 08820. Thanks - Suresh Makam



Srimathi & Sri E.S.L. Narasimhan, K. Ramalakshmi Arudra. Sri Narasimhan, AP Governor released Dr. Arudra's book "Dance Traditions of Andhra" on August 30, 2011. **(**See page 35**)**.

**Deepavali Program: Platinum Sponsor: NATS**

**Gold Sponsors:**
NATA
Ram & Girija Kolluri
Anand & Vasantha Paluri
Srinivasa & Satyaveni Rao
Sudhakar & Jaya Rayapudi

**Silver Sponsors:**
Swathi Gundapuneedi
Ravi & Varalakshmi Annadanam
Seshu & Kanaka Tatikola
Manju & Mohan Bhargava
T.P. Rao
Krishna Velaga
Ramesh & Visala Rachapudi
Rattiah Guduru
Brahmaji Valiveti
Uday Shanker (Paradise Biryani)
Dosa Palace (Sri Sai Foods)

## మెఱుపులు - దేశం కోసం

- **వేమూరి వేంకటరామనాధం**

ఈ మధ్యనే సెంట్ లూయిస్ నుండి బర్మింగ్ హాం (ఆలబామా) కు ఉద్యోగరీత్యా మాటిన నా కుమారుడు శశాంక్ ఇంటికి వెళ్ళి కొన్నాళ్ళు ఉన్న సందర్భంలో ఈ వ్యాసానికి బీజం కలిగింది. ఆ యింటిలో గోడలపైన ఎక్కుతున్న చిత్రాలలో దాదాపు మొట్టమొదటిది జాన్ యఫ్ కెన్నడీది. ఇది యెలా సంభవించిందో - దైవికంగా! దాని అనితర ప్రాముఖ్యం నా మనస్సుకు సహజంగా తగిలింది. కారణం ఆ చిత్ర మొక్కటే కాదు, దాని క్రింద కనులకు మెఱుపు కలిగించే రీతిని చేర్చబడిన ఆ మహావ్యక్తి యొక్క వాక్యం కూడ ఉంది. ఆయన పెదవులు జారి ప్రజకు వినిపించిన ఆ శబ్దాల కలయికలో ఎంత మాహాత్మ్యం ఉన్నదో, పాఠక మహాశయులకు చెప్పనవసరం లేదు.

ఆ చిత్రం - ప్రత్యేక కారణం లేకుండానే అనుకుంటాను - ఆ యింటిలో భోజనశాలలో గోడకెక్కటం వల్ల, నేను భోజనం చేస్తున్న ప్రతి సమయంలోను ఆ మాటలను చూడటమే కాదు, అందులోని విశిష్ట భావపరంపరను నాలో మననం చేసికొనటం సంభవించింది. అంతేకాదు ఆ వాక్యంలోని అభిప్రాయ-ఔన్నత్యం నన్ను ఈ "మెఱుపు" వ్రాయ ప్రోత్సహించింది. ఆ వాక్యం యిది:

**"దేశం నీకు ఏమి చేస్తుంది అని అడుగకు; నీవు దేశానికి ఏమి చేయ గలవు అని ప్రశ్నించుకో**." (Ask not what your country can do for you – ask what you can do for your country). ఈ వాక్యం ఏ వ్యక్తిపరంగా నైనా అర్థవంతమే కాని, అధ్యక్షపదవికి ఎన్నుకొనబడిన వ్యక్తి తన పదవీ స్వీకారసమయంలో ఇలా ఉచ్చరించాడు అంటే, అందులో ఎంతో ప్రత్యేక -ఔచిత్యం ఉంది యని మనం ఊహించ వచ్చును. అలాంటి ఊహను గూర్చి విశదీకరించటమే యీ వ్యాసం ప్రధానాశయం.

ముందుకు పోయే ముందు మన(భారత) దేశానికి సంబంధించిన ఒక మహత్తర సన్నివేశం సూచిస్తాను. కెన్నడీకి కొన్ని దశాబ్దాలకు ముందే గాంధీ దక్షిణాఫ్రికా నుండి ఇండియాకు తిరిగి వచ్చిన తరుణంలో గోఖలే మొదలయినవారు ఆయనకు స్వాగతాహ్వానం ఇచ్చే తలపుతో ముంబాయి రేవుకు వచ్చి నప్పుడు, సవినయంగా గాంధీ ఇలా అన్నాడు:

మ. "ఇది నాజీవితమందు పుణ్యదిన మంచెంతేని గర్వింతు; నా
పదముల్ భారతదేశమృత్తికల నోపం గల్గువేళన్ శుభ
ప్రదమౌ స్వాగతవాక్యముల్ పలికిరుల్లాసస్వభావప్రభా
హృదయుల్, నాకెఱిగింపరే తమరికేలీలన్ శ్రమింపగనో."
(స్వాతంత్ర్య సిద్ధి, p.14)

ఆ చివరి పంక్తి గమనించండి. "తమరికే లీలన్" - అనగా ఏ విధముగా, ఏ కార్యసాధనకై - "శ్రమ" పడవలెనో తెలియజేయుడని గాంధీ కోరాడు. ఈ బుద్ధి ధోరణికి, పైన విశదీకరించిన కెన్నడీ వాక్యానికి ఎంత సామరస్యము, సామీప్యము ఉన్నదో గమనించండి.

తిరిగి - పొడిమాటల అర్థం కన్న అంతకు మించిన తాత్పర్యం గల కెన్నడీ వాక్యాన్ని మనసులో ఉంచుకుందాం. దాని అంతరార్థం తన పదవి యొక్క సార్థక్యం దాని వలన తనకు ఏమి ప్రయోజనం, లేక లాభం, కలుగుతుంది, అని కాదు. తన వలన దేశానికి ఏమి మేలు చేకూరగలదు, అని. ఏ వ్యక్తి పరంగా నైనా తన వలన దేశానికి ఏదో విధమైన ప్రయోజనం కల్గ గలదని మనం అంగీకరించినా, దేశ-అధ్యక్షునిగా కాని ప్రధాన మంత్రిగా కాని ఉన్న వ్యక్తి పరమగా ఈ ప్రశ్నకు ప్రత్యేకమైన ప్రాముఖ్యం కలుగుతుంది. ఎందుకనగా, వానికి ఇతరవ్యక్తుల కన్న పెద్ద మట్టంలో వ్యయానికి తగిన పెద్ద మొత్తం ఉంటుంది, వ్యయం నిర్ణయించి, ఆ నిర్ణయాన్ని అనుసరించే అవకాశం విరివిగా ఉంటుంది, తాను ఫలవంతము, దేశశ్రేయస్కరము అనుకొన్న విధానాలకు వలసిన వ్యయం సమకూర్చగల రాజకీయ - సౌకర్యం తనకు పుష్కలంగా ఉంటుంది.

అంతేకాదు. ఏయే రంగాలలో వ్యయం అత్యుత్తమ ఫలితం కల్గ జేస్తుందో సరిగా గమనించటానికి వలసిన ప్రభుత్వ యంత్ర సౌకర్యం తనకు అందుబాటులో ఉంటుంది. ఆ వ్యయానికి - ఎప్పుడు, ఎక్కడ, ఏవిధంగా, ఎంతగా - ఆవశ్యకత ఉన్నదో స్ఫుటంగా, ఫలవంతంగా గమనించి తీర్మానించగల అవకాశం పుష్కలంగా ఉంటుంది. ఈ ప్రశ్నలన్నీ ముఖ్యమైనవే కాక, అసులభమైనవని గుర్తించండి. అవి యెంత కౌశల్యంతో అర్థం

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

చేసికొని ముందంజవేయాలో ప్రభుత్వం నడిపే అధికారి గమనించవలసిన ముఖ్యవిధి.

ఆ విధినిర్వహణలో ప్రప్రధమంగా కావలసినది పాలిత ప్రజను గుఱించి, దేశాన్ని గుఱించి క్షుణ్ణంగా తెలిసికొని యుండటం. తిరిగి గాంధీ ఉదాహరణ తీసికొంటే, గోఖలే ఆయన కిచ్చిన సలహా గమనించుదాం. "ఇది దక్షిణాఫ్రికా కన్న దశాధికమైన క్లిష్ట నటరంగ" మని "పదిదినములు పర్యటించి వచ్చిన యెడల" నీకే "విదితమ్మ"వుతుందని గోఖలే చెప్పాడు. ఆ మాట వెంట గాంధీ దేశాటనం చేసి వివిధ ప్రాంతాలలో ప్రజ ఏయే విధమైన క్లిష్ట పరిస్థితులలో ఉన్నారో, తన స్వాతంత్ర్య ఉద్యమానికి కావలసిన ప్రజా-ఆచరణోత్సాహం ఏ విధంగా ఇనుమడింప జేయాలో, కనులార చూసి, చెవులార విని, మనసార మననం చేసికొన్నాడు.

మన విశ్లేషణలో ఒక గంతు ముందుకు వేసి, ప్రజకు - తనకు కాదు - ఏది వాంఛనీయమో, అది యెలా చేకూర్చాలో, ఆ సన్నాహములో ప్రజయెక్క ఉత్సాహం సవ్యమైన మార్గంలో దేశసౌభాగ్యఫలితోద్యమంగా ఎలా ప్రపంచింప జేయాలో, రాజకీయవేత్తకు, పరిపాలకునకు దృఢంగా తెలిసి యుండాలి.

వెనుక నొకమారు ఒక సభలో - నేనున్నానుకూడా, వేదిక మీద - ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహారావును సభికులు ఒక ప్రశ్న వేశారు: "అయ్యా మీరు ఎదుర్కొంటున్న సమస్యలలో ఏది అతిముఖ్య మైనదండీ" అని ఆయన ఒక క్షణం కూడ ఆలోచించనక్కఱలేకయే అన్నారు," గడ్డివాములో సూది పడ్డది, అది తీయండి అన్నట్లుంది యీ ప్రశ్న. నాకున్నవే అన్నీ సమస్యలు. ఏది ముఖ్యమైనదని చెప్పగలను. ప్రజాసౌఖ్యం అన్న సులభవాక్యం తప్ప"అన్నారు. ఈ వాక్యంలోని విశాల తాత్పర్యంలో ఈ వ్యాసానికి తగిన విషయమొక్కటి గమనించుదాం. దేశానికి - దేశసౌభాగ్యం కోసం - అనగా ప్రజల సౌఖ్యం కోసం తానేమి చేయవలెనా, చేయగలనా అన్నదే తన నిరంతర-ఆందోళన. రాచరికం చేతిలో నున్న సుమనస్కుడు ఈ రీతిగా తన దృక్పధం పటిష్ఠం చేసుకోవాలి. మన నెహ్రూ, లాల్ బహదూర్ వంటి ప్రధాన మంత్రులలో ఈ ఆవేదన, దానికి తగిన స్వయం కృషి మన చరిత్రలో సువర్ణాక్షరాలతో వ్రాయబడియుంది గదా.భారతదేశంలోని యిటీవలి రాజకీయ నాయకత్వ పరిస్థితులను గుఱించి నేనీ వ్యాసంలో వ్రాయదలచలేదు. అందులో విచిత్రవిశేషాలు చదువరులలో చాల మందికి తెలిసియే యుంటాయి. ఒక స్పష్టమైన అంశం మాత్రం సూక్ష్మంగా సూచిస్తాను. మన దేశంలో పరిపాలకుల విధి యేమంటే: దేశంలో సమగ్రంగా వ్యాపించియున్న పేదరికం, అనారోగ్యం, విద్యా స్వల్పత్వం, అభివృద్ధినిరోధక పరిస్థితులు సంపూర్ణ -అవగాహన - పూర్వకంగా గమనించి వాటిని తొలగించే కార్యదక్షత తాము ఆచరణ రీత్యా ప్రదర్శించాలి. తీగెకదిలిస్తే డొంక అంతా చెదురుతుందన్నట్లు ఈ అతి పరిచితమైన విషయంపై ఎక్కువ పంక్తులు గుప్పించకుండా, ఒక చిన్న విమర్శక వాక్యం మాత్రం వ్రాయ సాహసిస్తాను. రానురాను పరిస్థితులు ఎలా క్షీణించినవంటే, ఎవరికి వారు నాయకత్వ తృప్తి కోసం రాజకీయాలను ( నూతన పక్ష స్థాపనలను) నిర్వహిస్తున్నారు. ఒక్క చిన్న మాట వినండి. ప్రపంచంలో ఆర్థికంగా, రాజకీయంగా అతిప్రఖ్యాతి గాంచిన ఇంగ్లండు, అమెరికాల వంటి దేశాలలో ఎన్ని ముఖ్య రాజకీయ పక్షాలు వస్తున్నాయి, ప్రభుత్వం చేత చిక్కించుకోగల దూకుడుతో? ప్రధానంగా రెండు: కన్సర్ వేటివ్, లేబరు; లేదా రిపబ్లికన్సు, డెమక్రాట్స్. ఇండియాలోనో - లెక్క పెట్టటం అంత తేలిక కాదు. అందులో ఎన్నో పక్షాల చరిత్రను నిష్పాక్షికంగా పరిశీలిస్తే, నాయకుల స్వార్థానికెంత తావు ఉన్నది, దేశసౌభాగ్యచింతన కోసం ఎంత అన్న ప్రశ్న మనలను ఎదుర్కొంటుంది.

ఈ వ్యాసం ముగింపులో దేశభక్తి బోధకమైన ఒక ప్రసిద్ధ కవితను ఉటంకిస్తాను. శ్రీ గురజాడ అప్పారావు వ్రాసిన గీతం, బహుజన పరిచితమైనది.

“దేశమును ప్రేమించుమన్నా
మంచి యన్నది పెంచుమన్నా
దేశమంటే మట్టికాదోయ్
దేశమంటే మనుషులోయ్”

ఈ దేశభక్తి ప్రబోధంలొ దేశమన్న పదానికి, భావానికి గల నిక్కమైన అర్థం చక్కగా తేలిన మాటలలో నిర్దేశించబడింది. కెన్నడీది యే వాక్యంతో ఈ వ్యాసం ప్రారంభించానో, దానిలోని అంతరార్థానికి, ఈ శ్రీ గురజాడ వారి గేయానికి గల సాన్నిహిత్యం గుఱించి నేను ప్రత్యేకంగా సమీక్ష చేయనక్కఱలేదనుకుంటాను.

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

.

ఇలాంటి శబ్దసంచయాల నుండి స్పష్టమయేదేమంటే, మన ధ్యేయం అభ్యుదయం, దేశం దేశం అని ప్రొతచేసే వారి మనస్సులో ఉన్న ప్రముఖభావం ఇదే. దేశాన్ని ప్రేమించటమన్నా, దేశభక్తి ఉన్నదని ప్రగల్భించటం లో నైనా, అంతర్గత విషయం ఏమంటే ఆనేలమీద ఉన్నది మనుష్యులని, దాని సద్గతి అంటే అక్కడి ప్రజల యొక్క క్షేమం అని, ఒక దేశం అభివృద్ధి చెందినదని అంటే – సాంఖ్యయోగ్యంగా అలా అని ప్రగల్భిస్తే - నిజమైన విషయమేమంటే అందలి ప్రజయొక్క జీవితాలలో అభివృద్ధి, సంతోషము, తృప్తి ఇనుమడిస్తున్నాయని. సాంఖ్య-అభివృద్ధి సూచికలకు నిక్కమైన ప్రజాక్షేమ –వృద్ధికి ఎంత చుట్టరికం ఉన్నదా, అన్న క్లిష్ట ప్రశ్నను నేను ఇక్కడ లేపటం లేదు. నా ఆర్థికవిజ్ఞాన రీత్యా, అది చాల గడ్డు ప్రశ్న!

నాలో ఈ భావపరంపరను పులకించిన ఆ గోడమీది బొమ్మకు తిరిగి నా అభివందనలుఅర్పిస్తున్నాను. అనుకొనకుండా ఈ వ్యాసానికి కారణమైన మా అబ్బాయికి నా శుభాకాంక్షలు.

**అమెరికా అందాలు**

అమెరికా ఇది అమెరికా
అందానికి ఆనందానికి
ఆ దైవం చేసిన అమరిక
పచ్చని పచ్చని చెట్లు
విరిసీ విరియని పూలు
ఏమి చెప్పను ఏమి చూడను
కవులకందని ఆ వింత అందాలు !
ఎత్తైన మేడలు

నీటిపై నడయాడే ఓడలు
రోడ్డుపై తిరిగే కారులు
వారంతా షికారులు !
ఎగిసి పడే నయాగరా
బిగిసే సొగసుల సోయగం
పసిడి బుగ్గల వినోదాలు
ఏ శిల్పి చెక్కని సహజ కాంతులు!
స్నో ఫాల్స్ సోయగాలు

సన్ బాత్ల స్వర్గసీమలు
క్లబ్బుల పబ్బుల సరదాలు
ఊహల కందని ఊసులు!
రేపన్న ఆలోచన లేని జనం
నేడన్నది మరువలేని ఆహ్లాదం
ఆకాశాన విమాన విన్యాసం
ఏ చిత్రకారుని చిత్ర విచిత్రం

**- శ్రీ కొల్లి సూర్యనారాయణ**


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

*Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &*
*Tiles of polished or glazed porcelain, ceramic & concrete*



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage….. Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis….just 20 minutes of your time!

Century 21
Real Estate for Your World

***Meet Rajagopal Kanukollu……….***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

# మొగలిరేకులు

\- రాధిక

విశ్వసుందరి లావణ్య కోనసీమకు వస్తుందన్న వార్త అన్ని పేపర్లలోనూ, టి.వి. చానల్స్ లోను వచ్చింది. డిల్లీలో ఉంటున్న ఆ అపురూప సౌందర్యవతి ఆంధ్రకు వస్తుందంటేనే హడావిడి మొదలైంది.

కోనసీమకు చెందిన మినిస్టరు ధనుంజయకు లావణ్యకు కొన్ని అనుబంధాలు ఉన్నాయి. అందుకే ఆయన అమలాపురంలో తన తల్లితండ్రుల పేరున నిర్మించిన వికలాంగుల సేవాసంస్థ "ఆశ్రయ"ను ప్రారంభోత్సవం చేయడానికి ఆవిడ వస్తుంది. ధనంజయ కూతురు అమెరికాలో ఉంటుంది. లావణ్య తమ్ముడు చైతన్య ధనంజయ కూతురు ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఇది చుట్టరికం. లావణ్య చిన్నాన్న, ధనుంజయ కూడ మినిష్టర్లు, మంచి స్నేహితులు కావడంతో ఇది బంధుత్వపు రాచరికం. మూడవది ధనుంజయ ఆఖరి తమ్ముడు కార్తికేయ, లావణ్య కజిన్ బ్రదర్ డిల్లీలో కలిసి మెడికల్ పీ.జి. చేశారు. అంతేకాక లావణ్య చెల్లెలుకి పోలియో ఉంది. ఇది మరో ముఖ్య కారణం లావణ్య కోనసీమ రావడానికి. అంతేకాదు చెల్లెలు ప్రభావంతో లావణ్య వికలాంగులకు చాల సేవ చేస్తుంది. లావణ్య అందం వంశపారంపర్యం. ఆమె మట్టిలోని మాణిక్యానికి సానపట్టినట్లు ముత్యానికి వాన (స్వాతి) నీటిలో రూపం ఇచ్చినట్లు బంగారాన్ని యాసిడ్ లో నానబెట్టి మెరుగు పెట్టినట్లు ఆ అందాన్ని ద్విగుణీకృతం చేసుకుంది. దానికోసం నోరు కట్టుకుంది, శరీరాన్ని వ్యాయామంతో కష్ట పెట్టింది. మొత్తానికి నిరంతర కృషితో ఆమె శరీరం పాలతోనూ పూలతోను బ్రహ్మ తయారు చేసాడేమో అనిపించేలా తన ఆకృతిని తయారు చేసుకుంది.

లావణ్య ఏ పక్కనుండి చూసినా అందమే, ఏ వస్త్రం ధరించినా, ఏ రకం హెయిర్ స్టయిల్ చేసినా "ఇది ఈమెకు బాగా లేదు" అని ఎవరు అనలేరు. ప్రపంచ దేశాలన్నీ ఆమె సౌదర్యానికి నీరాజనాలు పట్టాయి. సినిమాలకు, యాడ్స్ కు కోట్ల కొలది డబ్బు వచ్చి పడింది. దానితో ఆమెకు కొంచెం గర్వం పెరిగినా ధనంజయ అభ్యర్ధనను తోసి పుచ్చలేక పోయింది. ధనుంజయ అమలాపురం వచ్చినప్పుడల్లా లావణ్య ఇంట్లో జరిగే ఫంక్షన్లలో తీసుకున్న ఫోటోలు అందరికి చూపించేవాడు. అలా చుసిన వారిలో చాలామంది "ఇంత అందాన్ని ప్రత్యక్షంగా చూసిన నీవు అదృష్టవంతుడివి" అనగానే ఆ అదృష్టం కోనసీమ వాసులకు కలిగించాలనుకున్నాడు. ఆ ప్రయత్నమే ఈ ప్రారంభోత్సవం.

ప్రారంభోత్సవం పదిహేను రోజులుం దనగానే కోనసీమ కూడ విశ్వసుందరికి ఏమీ తీసిపోకుండా ముస్తాబయింది. అసలే ఎం.పి., ఆపై విశ్వసుందరిని తీసుకొని వస్తున్నాడు. ఇంక చెప్పేదేముంది. రంగు రంగుల తోరణాలు, బెలూన్లు, ఎన్నో రకాలయిన డెకరేషన్లు, ప్రారంభోత్సవ భవనం వికలాంగులదైనా, బయట సకల సదుపాయాలతో, అలంకరణలతో ఆ భవనమే ఇంద్ర భవనంలా ఉంది. అసలే లావణ్యది కళ్ళు తిప్పుకోలేని అందం. ఒళ్లంతా కళ్ళు చేసికొని మరీ మరీ చూడాలనిపించే సౌదర్యం. పైగా ప్రపంచమంతా ఆమె పేరు మారు మ్రోగిపోతుంది. అటువంటి ఆవిడను తీసుకొనివచ్చి సాదాసీదాగా ప్రారంభోత్సవం చేయించలేరుగా. అందుకే అంతా సందడి, అంతటా హడావిడి.

మొత్తానికి రాజమండ్రి విమానాశ్రయంలో దిగింది లావణ్య. అక్కడికి ఆమెను రిసీవ్ చేసుకోడానికి దాదాపు రెండు వేలమంది వెళ్లారు. కాని ఆమె ఎవరికీ కనబడక బురఖా వేసికొని తనకు కేటాయించిన ఖరీదైన ఎ.సి. కారులో కూర్చుంది. ఆమె కూడా ధనుంజయ, మేకప్ మేన్, గన్ మేన్ లు ఆ కారులో కూర్చున్నారు. విమానాశ్రయానికి వచ్చిన మరో రెండు వేలమంది, కార్లు, బస్సులు, స్కూటర్లలో ఆ కారును ఫాలో అవుతూ బయలుదేరారు. ఎక్కడ చేసినా పోలీసు బలగమే.

మండు వేసవి. ఫ్లయిట్ రెండు గంటలు ఆలస్యంగా రావడంతో ఆ రెండు వేలమంది మొహాలు వాడిపోయి ఉన్నాయి. ఇంకెంత మహా అయితే ఓ గంటన్నర ప్రయాణం అనుకుంటూ బయలుదేరారు. ముందు లావణ్య కారు. వెనుక వీరి వాహనాలు వెళుతున్నాయి. దారి పొడుగునా ఎక్కడ చూసినా జనమే. ఇసుకవేస్తే రాలదు. చినుకు పడితే నేల తడవదు అలావుంది పరిస్థితి. ప్రారంభోత్సవ స్థలం ఇంకా మూడు మైళ్ళు ఉందనగా ట్రాఫిక్ ఆగిపోయింది. ఏమిటని చూస్తే రోడ్డుకి అడ్డంగా రెండు కార్లు


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA Gemological Institute of America
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

గుద్దుకొని ఇద్దరు చనిపోయారట. ఆ గుద్దుకున్న కార్లను తీయాలంటే క్రేన్లు రావాలట.

ఇంక లావణ్య తో పాటు అందరు వెయిట్ చెయ్యక తప్పలేదు. ఒక గంట గడిచేసరికి లావణ్యలో అసహనం మెల్లగా మొదలయింది. తాను సముద్రం మధ్యలో షిప్ లో ఇరుక్కున్నట్లు, ఆకాశ గమనంతో మబ్బుల్లో చిక్కుకున్నట్లు ఫీల్ కాసాగింది. ఇటు ప్రక్క మైలు దూరం ట్రాఫిక్ నిలిచిపోయింది. పోనీ మెల్లిగా నడిపించి అవతలకు తీసికెల్లదామంటే మధ్యలో కాలువ వుంది. ధనుంజయ అందరికీ ఫోన్లు చేస్తూ బిజీగా ఉన్నప్పటికీ లావణ్యను ఏమీ అనుకోవద్దని ఏదేదో మాట్లాడుతూనే ఉన్నాడు. మేకప్ మేన్ ఆమెకు మేకప్ వేస్తూ పావుగంట పావుగంటకి పళ్ళరసాలు ఇస్తున్నాడు. మరో గంట గడిచింది. అవతలి పక్క బ్లాక్ అయిపోయిన వాహనాలను ముందు వెనకకు పంపితేనేగాని క్రేన్ రాదు. పోలీసులు ఆ ప్రయత్నంలో ఉన్నారు. లావణ్య వెనుక వస్తున్న జనాలు ఆ మండుటెండకు మాడిపోతున్నారు. వారికి ఆకలి దాహం ఎక్కువయ్యాయి. శోషవచ్చి పడిపోతామేమో అన్నంతగా ఉన్నారందరూ. వారికి కడుపులో వికారం మొదలయింది. సూర్యుడింకా చెలరేగిపోతున్నాడు.

ఇంకొక గంట గడిచేసరికి, ఎ.సి. కారులో కూర్చొని జ్యూస్ ఎక్కువగా తాగడం వలన లావణ్యకు బాత్రూమ్ కి వెళ్ళాల్సిన అవసరం వచ్చింది. దానితో ధనుంజయకు ఆ రోడ్డు ప్రక్కన కొబ్బరి తోటలోనున్న చిన్న పెంకుటింటికి లావణ్య ను తీసికెళ్ళడం తప్పలేదు. ధనుంజయకు ఈ పరిస్థితి చాలా బాధగా వుంది. ఎందుకు ఈవిడని పిలిచానా అని ఆయన, ఎందుకు ఇక్కడికి వచ్చానా అని ఆవిడ అనుకున్నారు. ధనుంజయ ఆమెకు సారీ చెబుతూనే ఉన్నాడు.

లావణ్యకు బురఖా వేసి ఆ ఇంటిలోనికి తీసుకెళ్ళారు. ఆమె కారు దిగగానే ఆ రెండువేలమందీ కుడా వాహనాలు దిగి బిలబిలమంటూ వచ్చేసారు. ఆ జనాలందరు వచ్చి తనను ఉక్కిరిబిక్కిరి చేస్తారేమోనని లావణ్య అనుకుంది కాని వాళ్ళందరూ ఆమె వెనకాల వెళ్ళలేదు. గుంపులు గుంపులుగా తోటలోనికి వెళ్లారు. కొన్ని సినిమాలలో పేదపిల్ల పాత్ర వేసినప్పుడు పూరిగుడిసెలో ఉండి ఏక్ట్ చేసింది లావణ్య అది గుర్తుకి తెచ్చుకొని తాను అక్కడ ఉండవలసి వచ్చినందుకు బాధపడకూడదని మనసుకు సర్ది చెప్పుకుంది. లావణ్యను ఓ చిన్నగదిలో కూర్చుండబెట్టారు. తన వెనక రాని ఆ జనాలు అక్కడికి వెళ్లి ఏం చేస్తున్నారా అని కిటికీలో నుండి తొంగి చూచింది లావణ్య. ఆ కొబ్బరి తోటలోనే ఆ ఇంటి ఇల్లాలు వీరందరికీ కొబ్బరినీళ్ళు, పలుచని మజ్జిగ తరవాణి, మామిడి, జామ, బొప్పాయి ముక్కలు, పనస తొనలు, వారి ఇంటిలో నున్న అరిసెలు, సున్నుండలు లాంటివి కొద్ది కొద్దిగా పెడుతోంది. ఎక్కువ ఎక్కువ పెడితే ఆమె దగ్గర ఉన్న పదార్ధాలు అందరికీ సరిపోవు. ఆ కొంచెం తిండికోసం వారందరూ ఒకరినొకరు తోసుకుంటూ ఆవిడ మీద పడిపోతున్నారు. అప్పటికే ఆకలి దాహంతో స్పృహ తప్పడానికి సిద్ధంగా ఉన్నవారికి లావణ్య అసలు గుర్తు రాలేదు.

ఆ ఇల్లాలిని నిశితంగా పరిసీలించింది లావణ్య. ముతక చీర, జారుడు ముడి, మొహానికి పసుపు, నుదుట పెద్ద కుంకుమ బొట్టు, మేడలో పసుపుతాడు సాదా నల్లపూసలతో అతి సామాన్యంగా ఉందావిడ. కాని మొహంలో వారి ఆకలి దప్పులు కొద్దిగానైనా తీర్చగలిగినందుకు ఎనలేని ఆనందం కనబడుతుంది. ఆజనాలను తనవైపు చూడనీయకుండా, ఆవిడవైపు రప్పించుకున్న ఆమె ఆ సమయంలో చాలా అందంగా కనిపించింది లావణ్యకు. ఇంతలో ఆవిడ లావణ్య దగ్గరకు వస్తుంటే అప్రయత్నంగా తానే ఎదురువెళ్ళి ఆ ఇల్లాలికి షేక్ హాండ్ ఇచ్చింది లావణ్య. మల్లెరేకుల లాంటి సున్నితమైన లావణ్య చేతులకు ఆవిడ గరుకు చేతులు చెరుకు పిప్పిలా తగిలినా వాటిని మొగలిరేకులు అనుకుంది లావణ్య. ఒకరు విశ్వసుందరి, మరొకరు అన్నపూర్ణేశ్వరి. వారి కలయికలో అందాన్ని ఆకలి జయించిందిసారి, జయిస్తుంది ప్రతిసారి. ఎందుకంటే గాలి తరువాత మనిషికి కావలసిన దాంట్లో నీరు, ఆహారం ప్రధమ స్థానం. అందం కళలది ఆఖరి స్థానం.

ఫలితం

భార్యను ఆశ్చర్యపరుద్దామని ఆమె పుట్టింటికి వెళ్ళి వచ్చేలోగా ఓ చీరకు ఫాలు కుట్టాడు సంతోష్. భార్య ఎంతో సంతోషం గా "ఇవి కూడా కాస్త కుట్టి పెడతారా? మీకు టైమున్నప్పుడే" మరో రెండు చీరలు భర్తకిస్తూ అందామె.

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

# ఉపయోగం

**- రాధిక నోరి**

ఆరోజు ఉదయం నిద్ర లేచినప్పటి నుండీ ఒళ్ళంతా నెప్పులుగా వుంది దీనబంధుకి. ఒక వారం రోజుల నుండీ అలాగే వుంటోంది. సాయంత్రం అయ్యేసరికి కొంత జ్వరం కూడా వస్తోంది. 'ఏమిటో, వయసయిపోయింది. ఆరోగ్యం మెల్లిమెల్లిగా దిగజారటం మొదలెట్టింది' అనుకున్నాడు మనసులో. ఉత్సాహంగా లేకపోయినా ఇంక తప్పదన్నట్లు లేచి మెల్లిగా పనులు చేసుకోవటం మొదలెట్టాడు. 'శ్రీరామచంద్రమూర్తీ! ఇంకా ఎందుకు స్వామీ నన్నీ భూమి మీద వుంచావు? ఇలా వృద్ధాప్యం బాధలు పడటం తప్ప నావల్ల ఎవరికి ఉపయోగం?' అనుకుంటున్నాడు మాటిమాటికీ. పొలం గట్టు మీద పండాయని పనివాళ్ళు నిన్న బోలెడంత గోంగూర తీసుకొచ్చారు. దివాను మీద కూర్చుని మెల్లిగా దాన్ని ఒలవటం మొదలెట్టాడు. ఇంతలో ఫోను మోగింది. ఆరోజు ఆ సమయంలో ఫోను వస్తుందని ముందే తెలుసు కాబట్టి సిద్ధంగా వున్నాడు. అనుకున్నట్లుగానే అమెరికా నుండి కొడుకు ఫోను చేసాడు. కుశలప్రశ్నలు అయిన తర్వాత కాస్సేపు మామూలు కబుర్లు చెప్పి ఫోను పెట్టేసాడు. ఇప్పుడు వేసుకుంటున్న మందులే క్రమం తప్పకుండా వేసుకుంటూ వుండమని, ఇప్పుడొచ్చిన అనారోగ్యం కేవలం వయసు వల్లనే కానీ ప్రత్యేకించి ఆందోళన చెందాల్సిన కారణం ఏమీ లేదని కొడుకు మరీమరీ చెప్పిన తర్వాత మనసులో ఏమూలో దాగిన ఆ రవ్వంత భయం కూడా పోయింది దీనబంధుకి. 'పిచ్చినాన్న, దూరాన వున్నా, పాపం, ధ్యాస అంతా ఒక్కడినీ వున్నానని ఎప్పుడూ నామీదే వుంటుంది' అనుకున్నాడు కొడుకు గురించి మనసులో గర్వంగా. గోంగూర వలవటం పూర్తయ్యింది. మెల్లిగా లేచి దొడ్లో వంకాయలేమన్నా వున్నాయేమో చూద్దామనుకుంటూండగా పక్కింటివాళ్ళ అమ్మాయి వచ్చింది చేతిలో ఏవో గిన్నెలతో, "తాతగారూ! ఏం చేస్తున్నారు?" అంటూ. "మీకు వంట్లో బాగాలేదని అమ్మ చెప్పింది. అందుకని భోజనానికి ఇబ్బంది పడకుండా ఏవో ఇచ్చి పంపించింది" అంది తన చేతిలోని గిన్నెలను టేబిల్ మీద పెడుతూ. "ఫరవాలేదులేమ్మా! ఇలా ఎన్నాళ్ళు మీమీద ఆధారపడతాను? అందుకనే ఇవాళ కాస్త సింపుల్ గా వండుకోవాలనుకుంటున్నాను. ప్రతీ రోజూ మీకెందుకీ శ్రమ?" అన్నాడు దీనబంధు. "శ్రమ ఏముంది తాతగారూ! బామ్మగారు వున్నపుడు ఇలాంటి సహాయాలు మాకందరికీ ఎన్ని చేసారు?" అంది ఆ అమ్మాయి. 'అవును. అనసూయ వున్నపుడు ఎంతమందికి ఎన్ని సహాయాలు చేసిందో! అందరికీ తలలో నాలిక లాగా వుండేది' అందుకే భగవంతుడు అంత సుఖ మరణం ప్రసాదించాడు' అనుకున్నాడు మనసులో దీనబంధు. యాంత్రికంగా తన పనులు చేసుకుంటున్నా ఆలోచనలు మాత్రం వదలలేదు.

భార్య అనసూయ గుర్తొచ్చి మనసంతా బరువెక్కింది. రెండేళ్ళ క్రితం అనసూయ గుండెపోటుతో హఠాత్తుగా మరణించింది. దీనబంధు జీవితం అప్పటినుండీ తలక్రిందులైపోయింది. ప్రశాంతంగా సాగుతున్న అతని జీవన నదిలో అల్లకల్లోలం లేచింది. వున్న ఇద్దరు పిల్లలు బాగా చదువుకుని బాగా పైకి వచ్చారు. స్వశక్తితో పైచదువులకి విదేశాలకి వెళ్ళారు. బాగా కష్టపడి పెద్ద పేరున్న డాక్టర్లు అయ్యారు. పిల్లలు దూరాన వున్నా ఎక్కడో అక్కడ సుఖంగా వున్నారు కదా అని సరిపెట్టుకుని భార్యతో వున్న వూళ్ళోనే ప్రశాంతంగా, సంతృప్తిగా సాగుతున్న అతని జీవితం అనసూయ మరణంతో హఠాత్తుగా స్థంభించింది. మనిషికి ఎప్పుడైనా వూహించనిది జరిగితే అది మంచైతే రెట్టింపు సంతోషం కలిగినట్లు, చెడైతే రెట్టింపు దుఖం కూడా కలుగుతుంది. దుఖానికి ఇంక షాక్ కూడా తోడైతే ఎలా వుంటుంది? రెండేళ్ళ నుండీ దీనబంధు పరిస్థితి కూడా అలాగే వుంది. జరిగింది నిజమని నమ్మటానికి, దానికి అనుగుణంగా adjust అవటానికి అతనికి చాలా కష్టంగా వుంది. అనసూయ బదులు తను పోయి అనసూయ బతికి వుంటే చాలా బావుండేది అని ఇప్పటికి లక్షసార్లన్నా అనుకుని వుంటాడు. చదువులు, పెళ్ళిళ్ళు అయిపోయాయి కాబట్టి పిల్లలకి తనకంటే అనసూయ అవసరమే ఎక్కువ వుంటుంది. మరి అనసూయని తీసికెళ్ళి నన్నెందుకు మిగిల్చావు, నావల్ల ఎవరికి ఉపయోగం? అని ఆ దేవుడిని అనుక్షణం ప్రశ్నిస్తూనే వుంటాడు. కానీ మన ప్రశ్నలన్నింటికీ దేవుని దగ్గరనుండి సమాధానాలు వచ్చేస్తే ఇంక మనిషికి అర్థం కాని చిక్కుప్రశ్నలంటూ ఏవీ మిగలవు ఈ ప్రపంచంలో. ముగింపు తెలిసిన కథలో ఎవరికైనా ఆసక్తి వుంటుందా?

అనసూయ పోయిన తర్వాత ఒక్కడవూ ఇక్కడేం చేస్తావు, మాతో వచ్చేయమని, పాపం, పిల్లలిద్దరూ చాలా అడిగారు. కానీ దీనబంధే ఒప్పుకోలేదు. కొడుకు, కూతురు తనవాళ్ళే! కానీ కోడలు, అల్లుడు Americans. వాళ్ళ culture లో ఎప్పుడన్నా చుట్టంచూపుగా వెళ్ళాలనిపిస్తే కూడా రావచ్చునా లేదా అని అడిగి, వాళ్ళు రమ్మంటే తప్ప ఎవ్వరూ వెళ్ళరుట. చివరికి తల్లితండ్రులు, తోబుట్టువులు అయినా సరే. అలాంటప్పుడు ఇంక తను శాశ్వతంగా వుండటానికి వాళ్ళ దగ్గరికి ఎలా వెళ్ళగలడు? అయినా ఈ వయసులో తను వున్న వూరు, కన్న దేశాన్ని వదిలేసి ఇంకో పరాయి దేశంలో వుండగలడా? అక్కడి పద్దతులకి adjust అవగలడా? కాస్త చలికే తను తట్టుకోలేడు. అలాంటిది ఆ చలి దేశాలలో తనెలా వుండగలడు? ఇది తనవల్ల అయ్యే పని కాదు బాబూ! అంతదాకా పిల్లలు ఏం అడిగినా వద్దనలేదు. పెద్ద చదువులు కావాలంటే తాహతుకి మించినపైనా చదివించాడు. విదేశాలకు వెళ్ళి ఇంకా చదువుతామని అంటే పిల్లలు దూరమవుతున్నారన్న బాధని కూడా పక్కకి నెట్టేసి అప్పు చేసి వాళ్ళను పంపించాడు. రెక్కలొచ్చిన పక్షులని ఎగరద్దని ఆంక్షలు పెట్టడం అన్యాయం అనుకున్నాడు. ఆ తర్వాత వాళ్ళు తమతో పని చేసే తోటి American doctors ని ప్రేమించాము, పెళ్ళి చేసుకుంటాం అంటే కూడా సరే అన్నాడు. చదువుకుని, సంపాదిస్తూ విజ్ఞులైన పిల్లలు దూరతీరాలు ఎగిరి వెళ్ళిన తర్వాత అక్కడి లోకంలో కలిసిపోవాలనుకోవటం చాలా సహజం, దాన్ని ఆపటం ఎవరి తరం అనుకున్నాడు. అనసూయ చాలా విముఖత్వం చూపించినా మెల్లిగా ఆమెకి నచ్చచెప్పాడు. మనం వద్దనడం వల్ల ఏదీ ఆగదు. ఆ నాలుగు అక్షింతలు వేసి మర్యాద నిలుపుకోవటం తెలివైన పని అని ఎంతో చెప్పిన మీదట ఆమె అతి కష్టం మీద ఒప్పుకుంది. పిల్లల పెళ్ళిళ్ళు తల్లితండ్రులుగా తమ బాధ్యత, అది తీర్చటానికే తనింకా వున్నాడు అనుకున్నాడు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ ప్రపంచంలోకి తను వచ్చిన పని అయిపోయింది. బాధ్యతలన్నీ తీర్చేసాడు. ఇప్పుడు అనసూయ కూడా తన తోడుని వదిలేసి వెళ్ళిపోయింది. ఈ వయసులో ఏ గమ్యమూ లేని ఈ ఒంటరి పయనం కష్టంగా వుంది. ఏ ప్రయోజనం లేని ఈ జీవితం దుర్భరంగా వుంది. కానీ జననమరణాలు మన అధీనంలో లేవు కదా! ఆలోచనల్లో పూర్తిగా మునిగిపోయిన దీనబంధుకి తెలియకుండానే నిద్ర పట్టేసింది. మళ్ళీ కళ్ళు తెరిచేసరికి సాయంత్రం అవుతోంది. రోజూలాగానే కోవెలకి వెళదామని బయలుదేరాడు. అక్కడ కనిపించిన తెలిసినవారందరితో మాట్లాడి ఇంటికి వచ్చేసరికి బాగా ఆలస్యం అయిపోయింది. అంతదాకా అందరితో కబుర్లలో పడి మరిచిపోయిన ఒళ్ళు నెప్పులు మళ్ళీ బాగా తెలియటం మొదలెట్టాయి. లేచి మందు వేసుకున్నాడు. కొంచెం ఆకలి అనిపిస్తే పొద్దున్న పక్కింటమ్మాయి ఇచ్చి వెళ్ళిన వంటకాలలో ఏవీ కొన్ని తినేసి భోజనం అయిందనిపించాడు. పడక్కుర్చీలో కూర్చుని ఏదో పుస్తకం తిరగేస్తూంటే మళ్ళీ ఫోను మోగింది. ఈసారి దీనబంధు కూతురు ఫోను చేసింది అమెరికా నుండి. తండ్రి అనారోగ్యం గురించి రకరకాల ప్రశ్నలు వేసి,

చివరికి ఆయన వేసుకుంటున్న మందులు సరి అయినవే అని తీర్మానించి "జాగ్రత్తగా వుండు నాన్నా! ఒక్కడివీ అక్కడ ఎందుకు, మా దగ్గరకి వచ్చేయమంటే వినవు, సమయానికి మందులు వేసుకోవటం మాత్రం మర్చిపోవద్దు" అంటూ పదేపదే జాగ్రత్తలు చెప్పింది. 'పిచ్చి తల్లి! ఎంత ప్రేమో నేనంటే. తన దగ్గరకి వచ్చేయమని మాటిమాటికీ బతిమాలుతుంది. ఈ వయసులో అక్కడికి వెళ్ళి ఎలా వుండగలడు తను' అనుకున్నాడు మనసులో. ఫోను పెట్టేసి మంచం ఎక్కితే మళ్ళీ కళ్ళమీదకి నిద్ర ముంచుకు వచ్చేసింది దీనబంధుకి.

మరునాడు ఉదయం వీధితలుపు ఎవరో కొడుతున్న శబ్దానికి నిద్ర మెలకువ వచ్చింది దీనబంధుకి. ఇంత పొద్దున్నే ఎవరబ్బా వచ్చింది అనుకుంటూ తలుపు తీసాడు. ఎదురుగా కరణంగారు, మునసబుగారు, ఇంకా కొంతమంది పెద్ద మనుషులు వున్నారు. వారితోబాటు పనిమనిషి రామి, ఇంకొంతమంది ఆడవాళ్ళు కూడా వున్నారు. రామి చేతిలో ఒక పసిపిల్లవాడు వున్నాడు. వీరందరినీ చూస్తున్న దీనబంధుకి ఆశ్చర్యంతో మతి పూర్తిగా పోయింది. 'పొద్దున్నే వీళ్ళందరూ తనింటికి ఎందుకు వచ్చారు?' అనుకుంటూ అప్రయత్నంగా వారికి లోపలికి రావటానికి చోటిచ్చాడు.

"క్షమించండి పంతులుగారూ! ఇంత పొద్దున్నే వచ్చి మిమ్మల్ని నిద్ర లేపాం. ఏం చెయ్యమంటారు? హఠాత్తుగా ధర్మసంకటమొకటి వచ్చి పడింది. ఏం చెయ్యాలో తెలియక మీ దగ్గరకి పరిగెత్తుకు వచ్చాం. ఈ వూళ్ళో అందరికీ తలలో నాలుక మీరేకదా! పండితులు, పురాణాలు చదివినవారు, అంతే కాకుండా మీ పిల్లలిద్దరినీ బాగా చదివించి, డాక్టర్లని చేసి అమెరికాకు పంపించినవారు, మా అందరికీ మార్గదర్శకులు మీరే కదా! అందుకని ఈ చిక్కు సమస్యకు సరైన పరిష్కారం మీరే చెప్పగలరన్న ఆశతో మీ దగ్గరకు పరిగెత్తుకు వచ్చాం" అంటూ కరణంగారు ఉపోద్ఘాతం మొదలెట్టారు. దీనబంధుకి ఏమీ అర్థం కాలేదు. కరణంగారి మాటలన్నీ అసందర్భంగా తోచాయి. అయోమయంగా చూసాడు అందరివైపు. ఇంతలో రామి చేతిలో వున్న పసివాడు చిన్నగా ఏడుపు మొదలెట్టాడు. "రామీ! ఈ పాపడెవరు?" అన్నాడు దీనబంధు. ఆశ్చర్యంతో మతి పోతోంది ఆయనకి.

"ఏంలేదు అయ్యగారూ! పొద్దున్నే ఎప్పటిలాగానే కోవెల వూడ్చి, కల్లాపు సల్లి ముగ్గెయ్యటానికి ఎల్లాను. కోవెల బయట రావిచెట్టు గట్టు మీద ఈ పసిపాపడు కనబడ్డాడయ్యా! పాపం, నిద్రలో వున్నాడు. సుట్టూ సూసాను ఎవురన్నా అగుపడతారేమోనని. గట్టిగా కేకకూడా యేసానయ్యా ఎవురైనా పలుకుతారేమోనని. ఎవురూ అగుపడలేదయ్యా! ఎవురూ పలకలేదు కూడానయ్యా! ఏంసెయ్యాలో తెలీలేదు. ఎవరో కావాలనే అక్కడ వదిలేసారయ్యా! ఎదురుగా దేవుళ్ళాంటి ఈ పసికూన. పాపం, తొంగున్నాడు. అలా అక్కడ వదిలేకపోయానయ్యా! ఏం సెయ్యాలో తెలీక దిక్కులు సూత్తావుంటే ఈ కరణంబాబులు పొద్దున్నే నడవటానికి ఆ దారమ్మట పోతూ కనిపించారు. ఇదిగో, మీ దగ్గరకు తీసుకొత్తావుంటే ఈళ్ళంతా పోగయ్యారు. ఈ పిల్లగాడినేం సేయాలో, అన్నీ తెలిసిన పెద్దాళ్ళు, మీరే సెప్పాలి సామీ" అంది రామి మెల్లిగా.

అప్పుడు చూసాడు తేరిపార రామి చేతిలోని ఆ పసివాడి వైపు దీనబంధు. సుమారు ఏడు, ఎనిమిది నెలలు వుంటాయేమో! ఈ గలభాకి మెలకువ వచ్చేసినట్లుంది. కళ్ళు తెరచి అందరినీ చూస్తున్నాడు. పాపం, సరైన పోషణాహార లోపం వలన సన్నగా, నీరసంగా వున్నా, ముఖం చాలా కళగా వుంది. చెంపకు చారడేసి కళ్ళు, సన్నటి ముక్కు, చిన్న నోరు, నల్లటి జుట్టు, ముద్దుగా వున్నాడు. పసిపాపలు దైవస్వరూపాలు. పాపం, ఏ తల్లి కన్నదో, ఎందుకు వదిలేసిందో, ఏ సమాజ భయం ఆమె చేత ఆ కసాయి పని చేయించిందో? ఇలా ఆలోచిస్తున్నాడు దీనబంధు.

"పంతులుగారూ! ఏ తల్లో వద్దనుకుని వదిలేసిందని మనందరికీ తెలిసిపోతోంది. ఏ పాపపంకిలం అనుకుని...." మునసబుగారు ఇంకా ఏదో అనేలోపే దీనబంధు ఆయన్ని ఆపేసాడు. "మునసబుగారూ! పసివాడిని పాపపంకిలం అనకండి. పాపలెప్పుడూ పాపాలు కారు. పైగా అన్నీ తెలుసనుకొన్న మనలాంటి పెద్దవాళ్ళే పాపాలన్నీ చేస్తారు. ఏమీ తెలియని ఇలాంటి పసిపాపలు కాదు. మన తప్పులకి అమాయకులు, దైవస్వరూపులైన పసివాళ్ళని గురి చేయటం న్యాయం కాదు" అన్నాడు ఆయనను మాట పూర్తి చేయనీయకుండా.

"చిత్తం. ఎంతమాట! అందుకే చట్టారీత్యా ముందుముందు మనెవ్వరికీ ఏ సమస్యా రాకుండా ఈ పసివాడిని ఏ అనాథాశ్రమానికో పంపించేయాల నుకుంటున్నాను. అక్కడుంటే సరైన తిండి, ఆశ్రయం, చదువు అన్నీ లభించే అవకాశం వుంటుంది" అన్నారు కరణంగారు. 'ఈ ఏర్పాటు బాగానేవుంది. మరి మా ఇంటికి ఎందుకు తీసుకొచ్చారు?' అనుకుంటూ ప్రశ్నార్థకంగా చూసాడు దీనబంధు వారందరి వైపు. "ఆ ఏర్పాట్లేవో తేలేదాకా వూరికి పెద్దలు, పండితులు, మీ దగ్గర వుంచుదామని మీ ఇంటికి తీసుకొచ్చాం. మా ఆడాళ్ళు సమయానికి వూళ్ళో లేరు. ఇంకెవరిని నమ్మాలో తెలీదు. మీరైతే రామి సహాయంతో పిల్లవాడిని బాగా చూస్తారన్న ఆశతో......." కరణంగారు దీనబంధు ముఖం చూసి ఆయన అనుమానం గ్రహించి అన్నారు. కానీ ఆయన ఒప్పుకుంటారో లేదో అన్న సంకోచంతో చివరి వాక్యం పూర్తి చేయలేదు.

దీనబంధుకి ఏమనాలో తెలీలేదు. అంతా గందరగోళంగా వుంది. మెదడు మొద్దుబారింది. అవుననటే ఏమిటో? కాదంటే ఏమిటో? ఎంత రామి సహాయం చేసినా, ఈ వయసులో ఇంతపసికందును తను సరిగ్గా చూడగలడా? ఎన్ని రోజులో, నెలలో కూడా సరిగ్గా తెలీదు కదా! మరి అంత బాధ్యత తను మోయగలడా? అలా అని వద్దు అంటే ఇంత నమ్మకంతో వారందరూ ఇస్తున్న పెద్దరికం పోతుందేమో! వాళ్ళు తన గురించి చెడుగా అనుకుంటారేమో! కాలం కేవలం ఒక సెకను పాటే గడిచినా దీనబంధు మనసు మాత్రం అతి వేగంగా ఆలోచిస్తోంది. ఇంతలో కరణంగారు లేచి వచ్చి గభాలున దీనబంధు చేతులు పట్టుకున్నారు. "పంతులుగారూ! కాదనకండి. నాకు కలెక్టరాఫీసులో పని వుంది. ఇంకో రెండు గంటల్లో నేను పట్నం వెళ్తున్నాను. పనిలోపనిగా ఆ అనాథాశ్రమం సంగతి కూడా కనుక్కుంటాను. ఒక వారంలో తిరిగి వచ్చేస్తాను. ఆ తర్వాత పిల్లవాడిని పంపించే ఏర్పాట్లన్నీ చేసేద్దాము. అంతదాకా కాస్త ఈ సహాయం చేసి పెట్టండి. మాకోసం కాదు, ఏ అశుభమూ శుభమూ ఎరుగని ఈ పసివాడి కోసం" అన్నారు బతిమిలాడుతున్నట్లుగా.

దీనబంధుకి ఒక్కసారి తన ఆలోచనలకి చాలా సిగ్గనిపించింది. 'ఛీ! ఇదేమిటి, ఇలా ఆలోచిస్తున్నాను!' అనుకున్నాడు వులిక్కిపడుతూ. ఏ నేరమూ చేయని ఆ అమాయక ప్రాణి ఏ చెడు చేతుల్లోకి వెళ్ళకూడదని కరణంగారు పడుతున్న తాపత్రయం అంతా అర్థం అయిందనిపించింది. "ఎంత మాటన్నారు? పొరపాటున కూడా అలా ఆలోచించకండి. దీంట్లో సహాయం చేయటం ఏం వుంది? అంతా ఆ పైవాడి ఆనతి. మీరు క్షేమంగా పట్నం వెళ్ళి లాభంగా మీ పనులన్నీ పూర్తి చేసుకు రండి. మీరొచ్చేదాకా ఈ పసివాడి బాధ్యతంతా నాది. ఇంక మీరు నిశ్చింతగా వెళ్ళి రండి" అన్నాడు చకచకా ఎంతో గొప్పగా feel అవుతూ.

వచ్చిన పని అయిపోవగానే అందరూ వెళ్ళిపోయారు. రామి మాత్రం పిల్లవాడికి చెంచాతో పాలు పట్టడానికి నానా తంటాలు పడుతోంది. దీనబంధు గభాల్న ముఖం కడుక్కుని వచ్చాడు. 'ఓ పార్వతీపతీ! శివాజ్ఞ లేనిదే చీమైనా కుట్టదన్నారు. ఇవాళ నా రోజు ఇలా మొదలయ్యేటట్లు చేసావేమిటి తండ్రీ?' అనుకుంటున్నాడు మాటిమాటికీ.

"బాబుగారూ! ఏదో తిప్పలు పడి కాసిని పాలు పట్టించాను. పాలపీక లేనిదే పసివాళ్ళు పాలు తాగరయ్యా. నేను సప్పున ఇంటికి లగెత్తుకెల్లి మా మనవడి పాలపీక, ఓ రెండు మూడు జతల బట్టలు తీసుకొస్తానయ్యా" అంటూ నిద్రబోతున్న పసివాడిని అక్కడ ఒక బొంత పరిచి పడుకోబెట్టి రామి వాళ్ళింటికి పరిగెట్టింది.

దీనబంధుకి జరిగినదంతా ఒక కలలాగా వుంది. 'రెప్పపాటులో ఎంత పని

జరిగిపోయింది! తనకేమాత్రమూ తెలియని, ఏలాంటి సంబంధమూ లేని ఒక చిన్న ప్రాణి తనింట్లో ఈ నిముషం నిద్ర పోతోంది. ఎవరు కన్నారో! ఎక్కడున్నారో! ఎందుకు వద్దనుకున్నారో! ఎలా వదిలేయగలిగారో! ఎక్కడన్నా దాగివుండి ఈ జరిగినదంతా గమనిస్తున్నారేమో! కన్న ఇద్దరు పిల్లల్ని పెంచి పెద్ద చేసి, పెళ్ళిళ్ళు కూడా చేసేసి, బాధ్యతలన్నీ తీర్చేసుకుని ఈ వృద్ధాప్యంలో కేవలం ఆ పైవాడి పిలుపు కోసం ఎదురు చూస్తున్నాడు తను. ఈ జీవిత చరమాంకంలో ఈ వింతబంధాన్ని ఎందుకు ముడిపెట్టాడు ఆ దేవుడు?'

రామి తిరిగి వచ్చేవరకూ ఇలా రకరకాలుగా ఆలోచిస్తున్నాడు దీనబంధు. అన్నట్లుగానే రామి చిటికెలో తిరిగి వచ్చింది. చకచకా పిల్లవాడి పనులన్నీ పూర్తి చేసింది. ఇంతలో దీనబంధు పనులు కూడా పూర్తి అయ్యాయి. స్నానం, సంధ్య వార్చటం అన్నీ పూర్తి చేసుకుని ఏదో వంట అయిందనిపించాడు. పిల్లవాడికి ఏం పెట్టాలో, ఎలా పెట్టాలో తెలీలేదు. తన పిల్లలకి ఇలాంటి పనులెప్పుడూ తను చేయలేదు. అనసూయే అవన్నీ చూసుకునేది. తనకేమీ కాని ఈ పసికందు కోసం ఈ వయసులో అవన్నీ నేర్చుకోవాలి ఇంక. ఇదే ఆ పరమాత్మ ఆనతి కాబోలు అనుకుంటూ ఆ వారం రోజులూ రామి సహాయంతో దీనబంధు, ఫరవాలేదు, పిల్లవాడి పనులన్నీ బాగానే చేసాడు. వయసులో వున్నప్పుడు కాకపోయినా ఈ ముసలి వయసులో పసిపిల్లల పనులన్నీ మొదటిసారిగా నేర్చుకున్నాడు. 'అభ్యాసం కూసువిద్య అన్నారు. చేస్తూ వుంటే సరి, అన్ని పనులూ అవే వస్తాయి. ఏమంత బ్రహ్మ విద్య' అనుకున్నాడు మనసులో ఆత్మ విశ్వాసంతో. ఈ వారం రోజుల్లోనూ ఆ పసివాడితో ఏదో తెలీని బంధం ఏర్పడింది దీనబంధుకి. ఏదో వింత ప్రేమ, ఇది అని చెప్పలేని ఏదో ఆప్యాయత, అయ్యో పాపం అనే జాలి కలుగుతున్నాయి ఆ చిన్న ప్రాణిమీద. అతను ఆ పిల్లవాడి ఆలనాపాలనలలో పూర్తిగా లీనమయి గమనించలేదు కానీ ఈ వారం రోజుల నుండి ఒళ్ళునెప్పులు, జ్వరం కూడా రావటం లేదు. ఒకవేళ వస్తున్నాయేమో, అతనికి మాత్రం తెలియదు.

ఆరోజు రాత్రి పడుకుంటే దీనబంధుకి ఒక పట్టాన నిద్ర రాలేదు. రేపు కరణంగారు పట్నం నుండి వచ్చేస్తారేమో! అనుకున్నట్లుగానే ఆ అనాధాశ్రమంవాళ్ళతో ఏర్పాట్లన్నీ చేసారో లేదో! ఒకవేళ అనుకోని విధంగా ఆ ప్రయత్నాలేవీ ఫలించకపోతే అప్పుడేం చేయాలి? పోనీ ఏ సమస్యా లేకుండా ఆ ఏర్పాట్లన్నీ సిద్ధం అయితే చాలా? తనకి సంతోషమా? అక్కడ ఈ పసివాడిని ఎలా చూస్తారో, వాడి బాగోగులు, రేపు వాడి చదువు సంధ్యలు వాళ్ళు ఏపాటి చేయగలరో? అనాధాశ్రమాలలో ఏ దిక్కు లేని పసివాళ్ళు పడే బాధలు పేపర్లలో చదువుతూనే వుంటాడు తను. అలాఅని అన్నిచోట్లా అలాగే వుంటుందని కాదు. మంచివి, పిల్లలందరినీ క్రమశిక్షణతో పెంచేవి కూడా వున్నాయి. ఏమైనా తెలిసితెలిసీ ఏ గేరంటీ లేని ఆ చోటుకి ఈ అమాయక ప్రాణిని పంపాలని ఎందుకు అనుకుంటున్నాడు తను? దీనబంధు మనసులో ఏవో తెలీని భయాలు, కళ్ళెదురుగా ఏవో నీలి నీడలు కదలాడాయి. అప్రయత్నంగా మంచం మీద తన పక్కనే పడుకున్న బాబుని హృదయానికి గట్టిగా హత్తుకున్నాడు. 'బాబూ! నా చిట్టి నాన్నా! నిన్ను ఎక్కడికీ పంపనురా! నా దగ్గరే వుంచుకుంటాను. నిన్ను నా చేతులతో నేనే పెంచుతాను. నా పిల్లల చిన్నతనం అప్పుడు వాళ్ళకి తండ్రిగా నా బాధ్యతలన్నీ తీర్చాను. అనసూయ అండదండలున్నాయి కాబట్టి అంత కష్టంగా అనిపించలేదు అప్పుడు. ఇప్పుడు ఒంటరినైనా సరే, ఈ ప్రపంచాన్నంతటినీ నడిపించే ఆ జగన్నాటక సూత్రధారి కనుసన్నలలో నడిస్తే ఇంక కష్టం ఏముంటుంది? మనందరినీ నడిపించే ఆ పైవాడు వున్నంతవరకూ నీ చేత చిట్టిపొట్టి నడకలు నడిపించటానికి నేనెందుకు భయపడాలి? ఆయన కృప వలనే జరుగుబాటుకి ఏ లోటూ లేదు తనకి. ఇంకా ఇప్పుడు పిల్లలు బ్రహ్మాండంగా సంపాదిస్తున్నారు కాబట్టి అవసరం అయితే వాళ్ళ సహాయం కూడా వుంటుంది తనకి. శరీరంలో, ఫరవాలేదు, ఏదో వయసు సహజంగా వుండే చిన్న చిన్న చికాకులు తప్ప పెద్దగా చెప్పుకోతగ్గ దీర్ఘవ్యాధులేవీ లేవు. ఆరోగ్యాన్ని ఇలాగే జాగ్రత్తగా చూసుకుంటే ఇంకా కొన్నేళ్ళపాటు బాగానే బతకగలడు. తను చేయబోయే ఈ పనిని, తన ఈ నిర్ణయాన్ని స్వర్గంలో వున్న అనసూయ చాలా మెచ్చుకుంటుంది. "చిన్న వయసులో పిల్లలు పుడితే మనం వయసులో వున్నప్పుడే వారి బాధ్యతలన్నీ తీరిపోతాయి. బాగానే వుంటుంది కానీ మనకి ఏమీ తోచదు. ఇప్పుడు చూడండి. నాకెంత తీరికో! చక్కగా మనవలు వుంటే వాళ్ళని పెంచుతూ కాలం గడిపేదాన్ని" అని అస్తమానూ అంటూ వుండేది తనతో.

'అనసూయా! చూస్తున్నావా ఏం జరుగుతోందో ఇక్కడ? మనకేమీ కాని ఈ పసిబిడ్డ ఏదో అజ్ఞాత ఘటన వలన మనింట్లో వచ్చి పడ్డాడు. మన బిడ్డలు దూరంగా వున్నారని, నా ఒంటరితనానికి మందుగా ఈ పసికూనని ఆ ఈశ్వరుడే పంపించాడేమో! ఈ వారంరోజులుగా ఈ బిడ్డతో గడిపాను. ఏదో తెలియని తియ్యటి బంధం పెనవేసుకుంది నాకు వీడితో. గడచిపోయిన మన పిల్లల బాల్యం గుర్తొస్తోంది వీడిని చూస్తోంటే. ఎంత బాగా నవ్వుతాడనుకున్నావు? ఆ బోసినవ్వులు, ఆ ముురిపాల కిలకిలలు, ఆ కొంటెచూపులు నాకు మనబ్బాయి చిన్నతనం గుర్తొస్తోందనుకో! అనసూయా! ఇప్పుడు నేను తీసుకున్న నిర్ణయం నీకు చాలా నచ్చుతుంది కదూ! నువ్వే వుంటే నన్నెంతో సమర్ధించేదానివి. అవునా?' అంటూ చెప్పుకుంటున్నాడు చచ్చి స్వర్గాన వున్న భార్యతో. పైలోకంలో అనసూయ సంతోషిస్తుంది, తనకు తెలుసు. మరి పిల్లలు? వారి మాటేమిటి? తన ఈ నిర్ణయాన్ని వాళ్ళు ఒప్పుకుంటారా? ఈ వయసులో ఇప్పుడీ బరువు బాధ్యతలు నీకెందుకు నాన్నా అంటారేమో! నీ తర్వాత ఈ పిల్లవాడి బాధ్యత ఎవరిది అని ప్రశ్నిస్తారేమో! అసలు ఇదంతా నువ్వొక్కడివీ ఖాళీగా ఏ పని లేకుండా అక్కడ వుండటం వలనే వచ్చింది, వచ్చేసెయ్ మా దగ్గరికి అంటూ తనని ఒత్తిడి చేస్తారేమో! అప్పుడు తనేం చేయాలి? వారినెలా ఒప్పించాలి? వారి సహకారాన్ని ఎలా పొందాలి? ఏమో! అన్నింటికీ ఆ భగవంతుడే వున్నాడు. ఘటనాఘటన సమర్ధుడు. ఆయనే అన్నీ చూసుకుంటాడు. తను మాత్రం రేపు కరణంగారికి తన నిర్ణయం గురించి చెప్పేస్తాడు. తన సంకల్పంలో చెడు ఏమీ లేదు. కాబట్టి ఆ భగవదనుగ్రహం తనకి తప్పకుండా వుంటుంది. అసలు ఈ పని కోసమే తన ఆయువుని ఇలా పొడిగించాడేమో ఆ దేవుడు! పిల్లలు పెద్దవారై, చదువుసంధ్యలు పూర్తయి, పెళ్ళిళ్ళు కూడా చేసుకుని దూరమయిన తర్వాత, ముఖ్యంగా అనసూయ కూడా తనని వదిలేసి వెళ్ళిపోయిన తర్వాత తనకి బతుకు మీద వాంఛ నశించిన మాట నిజం. ఎన్నోసార్లు తననెందుకు ఇంకా ఈ భూమ్మీద వుంచావని, తన బ్రతుక్కి ఏం అర్థం అని, తన వల్ల ఎవరికి ఏం వుపయోగం అని ఆ దేవుడిని అనేకసార్లు ప్రశ్నించిన మాట కూడా నిజం. కానీ జననమరణాలు మన చేతిలో లేవు. ఆ భగవంతుడు ఏమి చేసినా దానికొక అర్థం వుంటుంది. మన అవివేకం వలన మనకి అర్థం కాకపోవచ్చు. కానీ ఈ ప్రపంచంలో ప్రతీ జీవి మనుగడకి ఒక అర్థం, పరమార్థం వున్నాయి. బహుశా తన జీవితానికి ఈ చివరి అధ్యాయంలో ఈ బాధ్యత ఇంకా మిగిలి వుందేమో! ఎవరూ లేని ఈ పిల్లవాడి చదువు సంధ్యలు, మంచిచెడ్డలు అన్నీ తను నిర్వాకం చెయ్యాలి కాబోలు. అందుకే తన శ్వాస ఇంకా ఆడేట్లు చేస్తున్నాడేమో ఆ దేవుడు! ఏమో! వేదశాస్త్రాలు చదివిన మహామహా పండితులకే ఆయన లీలలు సరిగ్గా అర్థం కావు. ఇంక అతిమామూలు మనిషయిన తనెంత? తన పరిజ్ఞానమెంత? ఏమైనా ఈ పసివాడిని మాత్రం తను వదులుకోలేడు. రేపటి నుండీ ఈ కొత్త బాధ్యత మీదే తన దృష్టి కేంద్రీకృతమై వుంటుంది. ఈ వయసులో ఈ ఒంటరి బతుక్కి ఇదే వుపయోగం!

ఇలా ఆలోచించి గట్టిగా ఒక నిర్ణయం తీసుకున్న తర్వాత దీనబంధుకి గాఢంగా నిద్ర పట్టింది.


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

## బతుకు కలేజా!

- నిడదవోలు మాలతి

భూపతిఁ జంపితి, మగడు భూరిభుజంగము చేత జిక్కి చచ్చె
సేనాపదఁ జెంది ఉదయార్కుని పట్టణము జేరి
వేశ్యనై కాలము బుచ్చ, పట్టి విటుండై రాగ
సంతాపము చెంది ఇటు గొల్లభామనైతి నృపతీ, వగపేటికి
చల్ల చిందినన్.

(షరా మామూలే. నాకు గుర్తున్నట్టు రాసేను కనక దోషాలుండొచ్చు). ఈమధ్య నాకీ పద్యం అస్తమానం గుర్తొస్తోంది పిలవనిపేరంటంగా. అసలే చికాగ్గా ఉన్నానేమో దీనిమీద ఏదో రాసేస్తే తప్ప వదిలేలా లేదని రెండురోజులుగా అనుకుంటున్నాను. అది చాలనట్టు, లేదా నా అనుమానాన్ని ధృవపరుస్తూ … ఇవాళ పొద్దున్నే లేచి వాక్కెళ్తే, దారిలో సైడువాకుమీద బారెడు భుజంగం విలాసంగా సాగిలపడి దర్శనమిచ్చింది. సూర్యనమస్కారాలు చేస్తోందేమో అనుకున్నాను కానీ దాని తల కాక తోక ఉంది ఉదయభానుడివేపు. అంచేత అది సన్ బేదింగ్‌గా గుర్తిస్తున్నాను. ఇలా ఆలోచిస్తూ ఆదమరిచి నడుస్తున్న నేను ఎత్తిన కాలు వెనక్కి తీసుకుని ఠక్కున ఆగిపోయేను ఆ పాముని చూడగానే. ఆ తరవాత దాన్ని కాలితో పక్కనున్న గడ్డిలోకి తోసేద్దామా అని ఆలోచించేను. ఆలా తేరి చూస్తుంటే, నాలుగు క్షణాలతరవాత అది కానీ బతికుంటే నాకింక బతుకుండదేమో అన్న ఆలోచన వచ్చింది. సరే, ఈ సైడ్ వాక్ మీద చాలామందే నడుస్తుంటారు, ఎవరో ఒకరు దాన్ని పక్కకి తీసి పుణ్యం కట్టుకుంటారు, ఆ పుణ్యం వాళ్ళని కట్టుకోనిమ్మనడమే న్యాయమని నాకు నేను నచ్చచెప్పుకుని ముందుకు సాగిపోయేను. నేను తిరిగి వస్తుంటే మరో ఇద్దరు “ఎదురైె అక్కడ పాముంది చూసేవా?” అని అడిగి, తాము ఇంటికెళ్ళగానే, animal control వాళ్ళని పిలిచి, దానికి వసతి కలిగిస్తామని చెప్పేరు. మరేమో నాకు ఆ గొల్లభామ జీవితం మరోసారి మనసులోకి వచ్చింది.

భూపతి చంపితిన్ అంది కానీ ఆ వెనక కతేమిటో మనకెరిక లేదు. ఆమెని కోరి వచ్చేడనే అనుకుందాం. ఆవిడ వల్లకాదని కూడా అని ఉండాలి. రాజుకి మాత్రం అది తలకెక్కలేదు. అంచేత రాజుని చంపేసి సమస్య పరిష్కారం చేసేసుకుందావిడ. కట్టుకున్న మొగుడు పాముకాటు వాతబడి చచ్చేడు. ఆ చావులో ఆవిడ ప్రమేయం లేదు. ఆ తరవాత, మనకీఊరు అచ్చిరాదనుకుని, ఆ ఊరొదిలి మరోఊరికి పోతే అక్కడా ఇక్కట్లే. వేశ్యగా బతుకుతుంటే కన్నకొడుకే విటుడుగా వచ్చేడు. దాంతో ఛీ ఏటీ బతుకు అనుకుని మనసు విరిగి, గొల్లభామగా కాలం వెళ్ళబుచ్చుకుంటోంది. జీవితం ఇంత క్రూరహింసలు పెట్టినతరవాత కూడా బతుకుమీద ఆశ చావలేదు ఆ మనిషికి. చల్ల అమ్ముకుని చేత పడ్డ నాలుగు డబ్బులతోనే కాలం గడుపుకుంటోంది. అయితే ఆ అనుభవాలమూలంగా తనకి కూడు పెడుతున్న చల్లమీద అట్టే గౌరవంలేదు ఆమెకి. బహుశా వెనకటి జీవితాన్ని తలుచుకునేమో వయ్యారాలు పోతూ, నెత్తిమీద కుండలో చల్ల రోడ్డంతా చిమ్ముకుంటూ పోతోందే కానీ “అయ్యో ఈ చల్ల ఒలక్కుండా జాగ్రత్త పడితే నాకు మరో కాన్డబ్బు మిగుల్తుంది కదా” అన్న యావ లేదు. ఇదే నాకు గొప్పగా అనిపించింది. మామూలుగా వేశ్యలంటే నాకట్టే గౌరవం లేకపోయినా ఇలాటిమనిషిని చూసినప్పుడు మాత్రం నాకేదో పాఠం చెప్తున్నట్టే ఉంటుంది.

కొందరి జీవితాల్లో నేను సాధించిందిదీ అని చెప్పుకోడానికేం ఉండదు. ఏం చేయబోయినా చుక్కెదురు. ఎలా పొద్దు పుచ్చుకోబోయినా ఏదో ఒక ఆపద … ఇలాటివాళ్ళు ఎలా బతుకుతారు? వాళ్లని అలా బతికించే అగ్గిరవ్వ ఎక్కడ ఉంటుంది? ఛీ, ఎందుకీ బతుకు? ఇలాటి బతుకు బతికే కంటే చస్తే పోలా? అని అనిపించదా?

కొందరు చావంటే భయం మూలంగా బతికేస్తారేమో మరి. చచ్చి సాధించేదేమిటి అన్న నిరాశకన్నా, చస్తే ఆవలి తీరాన ఏముంటుందో తెలీకపోవడంచేత మరింత భయమేమో. లేదా, ఇక్కడ ఈ లోకంలో మనం నొల్లుకోవలసిందేదో కోల్పోతామేమో అన్న భయమే ఇంకా ఎక్కువేమో. ఇక్కడ కొడుకులమీదా, కోడళ్లమీదా అరవలేకపోతే కానీసం వీధికుక్కమీద ఓ రాయి విసరొచ్చు. మనకి కోపం తెప్పించినవాళ్ళనందర్నీ ఊహల్లో పొడిచేయొచ్చు. కథల్లో కాల్చేయొచ్చు. కేవలం అలాటి ఊహలతోనే బతుకంతా వెళ్ళదీసుకోవచ్చు. మరి చస్తే, అక్కడ

ఇలాటి సౌలభ్యాలు లేకపోతే, “నాకక్కర్లేదీ చావు” అంటూ తిరిగి బతికేయడానికి వీల్లేదు కదా. హుమ్. మారు సీను లేని బతుకైనా కంటకప్రాయమే అనుకుంటా. మనం ఏం చేసినా మరో సదుపాయం ఉండేలా చూసుకుంటాం, తెలిసో తెలియకో.. ఈ ఇల్లు కాకపోతే మరో ఇల్లు, ఈ ఉద్యోగం కాకపోతే మరో ఉద్యోగం, ఈ ఊరు కాకపోతే మరో ఊరు, ఈ స్నేహం కాకపోతే మరో స్నేహం .. ప్రతిదానికీ రెండో సదుపాయం సిద్ధంగా ఉంటుంది.

పెళ్ళిలో పూర్వం ఈ ప్రత్యామ్నాయం లేదు. అందుకే for better or worse, … until death do us part … లాటి ప్రమాణాలు వచ్చేయి. తెలుగుపెళ్ళిలో పెళ్ళికొడుకు, పెళ్లికూతురుచేత వల్లె వేయించే సంస్కృత మంత్రాల్లో కూడా ఇలాటిదే ఏదో ఉందనుకుంటా. నాకు అంతగా తెలీదు లెండి. ఇప్పుడు అలా కాదు. డెత్తు పార్టు చేసేవరకూ వెయిటు చెయ్యఖ్ఖర్లేదు ఎవరూ. అందుకే నాకు అప్పుడప్పుడు అనిపిస్తుంటుంది. Until death do us part అన్నది మార్చి until courts do part us అని చెప్పుకోవాలని. అంచేత కూడా డెత్ విలువ పడిపోయిందని నా అభిప్రాయం. లేకపోతే సూయిసైడ్ బాంబర్లు అంత తేలిగ్గా దొరకరు ఎవరికీను. కాలంబైన్‌లో కుర్రాళ్ళిద్దరూ అంతమంది పిల్లల్ని చంపేసి తాము కూడా చచ్చిపోయేరు. అదంతా వాళ్ళప్లాను ప్రకారమే జరిగింది. అంటే మరి వాళ్ళంతా చావంటే భయం లేనివాళ్ళన్నమాటే కదా.

దీనికి చల్ల చిందిస్తూ వగలు పోతున్న వయ్యారి గొల్లభామకీ ఏమిటి సంబంధం అంటారా? చల్లమ్ముకునే గొల్లభామకి గల సాహసమే! ఆమెకి బతుకుమీద తీపి కానీ చావలేక బతుకుతోంది అనిపించలేదు నాకు ఆ పద్యం చదివితే. బతుకుశిఖలంది పుచ్చుకుని, ఉన్నదాంట్లోనే దర్జాగా, వగలు పోతూ, వయ్యారాలు పోతూ బతికేసే సాహసమే కనిపించింది నాకు. అదన్నమాట కథ!

వంశ పారంపర్యం

"వెంకయ్యగారూ... ఈ జబ్బు మీతో రాలేదు. వంశపారంపర్యంగా వచ్చింది. ఆపరేషన్ చేస్తే పోతుంది" చెప్పాడు డాక్టర్. "అమ్మయ్య... బతికించారు. అయితే ఆ అపరేషనేదో మా తాతయ్యకు చెయ్యండి" చెప్పాడు వెంకయ్య.

Livingston Pediatrics
You are our top priority!

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



Dr. Ramalakshmi Yeramilli, MD
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

**గోడ – గొడవ**

– జొన్నలగడ్డ శ్యామల

పొద్దున్నే నా సెల్ మెసేజ్ శబ్దం వినిపించింది. ఏమిటా అని చూస్తే బంధువోకాయన ఒక కొటేషన్ పంపించాడు. సారాంశం ఏమిటంటే గడియారం కనుక్కోని రోజుల్లో మనుషులకు ఎంతో సమయం ఉండేదట. ఇప్పుడు ప్రతివారికీ ఇంట్లోనే కాదు, చేతికి వాచీ, కీ చెయిన్ లో వాచీ సెల్ లో టైమ్ ఉన్నా ఎవరికీ సమయం ఉండటం లేదట. నిజమే. ఆదరాబాదరాగా ఆఫీసుకు బయలుదేరిన నాకు ఆ సూక్తి మళ్ళీ గుర్తొచ్చింది. సరిగ్గా గేటు దగ్గరికి వచ్చేసరికి ఎవరో మా ఇంటికేసి పరిశీలనగా చూస్తున్నారు. ఏంటా అని నేనూ అటు చూసాను. అర్థమైంది. ఆయన చూపు కొబ్బరిచెట్టుకున్న కాయలకేసి. నాకు మాత్రం మరుక్షణం వెలిసి, కళ తగ్గిన మా ఇంటి గోడలు కనిపించటమే కాదు, నా కళ్ళలో తిష్ట వేసి అడుగు ముందుకు పడినా, ఆలోచనను మాత్రం కొనసాగించాయి. "ఏమిటో ఈ మనిషి. ఇంటికి రంగులు వేయించమంటే వినిపించుకోరు. పైపెచ్చు వేస్తే మాత్రం ఎంతకాలం ఉంటుందేమిటీ, మున్సిపాలిటీ వాళ్ళు క్లీన్ అండ్ గ్రీన్ పేరుతో ఇంటి ముందే చెత్త తగలేస్తూ ఉంటారు.

ఆ అంతులేని పొగకు ఇల్లు పోగచూరకుండా ఉంటుందా? మళ్ళీ వానాకాలం రానే వస్తుంది. అనవసరమైన డబ్బు దండగ. లేనిపోని డాబులు కాకపోతే ఇలా ఉంటే ఏం నష్టంట ? "ఒకసారి ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చారు. ఆపైన ఆ మాట ఎత్తితే విననట్లే నటిస్తారు. ఆయనకు చెప్పినా ఒకటే, గోడకు చెప్పినా ఒకటే. అయినా ఇది గోడల విషయమే కదా, వినిపించుకుంటాయేమో … .నా ఆలోచనకు నేనే నవ్వుకున్నాను.

హమ్మయ్య ! బస్టాప్ వచ్చేసింది. ఇంక బస్సు రావాలి. మళ్ళీ ఆలోచన గోడను వదలనంటోంది. అసలు చాలాకాలం ప్రహరీగోడ కట్టడానికే వెనకడుగు వేశారు. మొక్కలంటే ఉన్న ప్రేమ కొద్దీ బంతి మొక్కలు పెట్టి, వాటికి పెద్ద బండరాళ్ళు అడ్డు పెట్టా. కనపడనంత పొట్టిగా ఉన్నంత కాలం అవి బాగానే వున్నా, కాస్త పైకి రాగానే ఏ ఆవో, బర్రో ఎంచక్కా తినేసి, నోరాడించుకుంటూ వెళ్ళేవి. కళకళలాడిన మొక్కలు అంతలోనే కనబడకుండా పోవడం ఎంతో బాధగా ఉండేది. ఒకసారి ఇంతెత్తున మరువం పెరిగింది. ఓ సుప్రభాతాన అది కాస్తా మాయమైంది. అంతలో అడ్డగోడ గుర్తొచ్చింది. మా సొంత ఊళ్ళో మా ఇంట్లో వంటింటికి ముందు అడ్డగోడ వుండేది. దానిమీద చిన్న, చితక వస్తువులుండేవి. ఇప్పటి పార్టిషన్ కు పాతరూపం అడ్డగోడ కావచ్చు. కాకపోతే పార్టిషన్ కు కావలిసినట్లుగా జరుపుకునే వీలుంటుంది. అడ్డగోడకుండదు.

ఇంక పిట్టగోడల మాటకొస్తే డాబా పై తక్కువ ఎత్తులో కట్టే అడ్డే పిట్టగోడ. అక్కడినుంచి చుట్టూ ప్రపంచం అందంగా కనిపిస్తుంది. అయితే పిట్టగోడ వద్ద వుంటే పిల్లలతో చాలా జాగ్రత్తగా ఉండాలి. బస్సు వచ్చేసింది. లక్కీగా సీటు కూడా దొరికింది. ఇంకేం ఆలోచనల గోడ కట్టడం మళ్ళీ మొదలైంది. చిన్నప్పుడు దాదాపుగా అందరిళ్ళలో గోడకు రబ్బరు తేలు బొమ్మలుండేవి. అంతెందుకు? గోడమీద బొమ్మ, గొలుసుల బొమ్మ, వచ్చే పోయేవారికి వడ్డించు బొమ్మ? అంటూ పొడుపు కథే వుంది. గోడలను చక్కని సీనరీస్ అలంకరించుకుంటారు చాలామంది. గోడలకు మేకు కొట్టే విషయంలో అద్దెవారికి, ఇంటి యజమానులకు పెద్ద గొడవలే అయ్యేవి.

మా కొలీగ్ ఒకామె చెబుతుంటుంది – "మా ఆయన ఎందుకు లేటయిందంటే పూటకో కహాని వినిపిస్తాడు. అబద్ధం ఆడినా గోడ కట్టినట్టుండాలని ఈయన్ను చూసే చెప్పారేమో అనిపిస్తుంది. ఆ క్షణాన నమ్మేస్తాను. ఆనక అంతా వట్టిదే అని స్వగతంగా సణుక్కుంటాను" అని.

ఇది ప్రచార యుగం. దేనికైనా ముందుగా కావలిసింది ప్రచారమే. చెదలమందు కోసం చూస్తున్నారా, మమ్మల్ని సంప్రదించండి, ఇక నిశ్చింతగా తల్లులు ఉద్యోగం చేసుకోవచ్చు, మూడు నెలల వయసు నుంచి పిల్లల సంరక్షణ మేం చూస్తాం. వండర్ కిడ్స్ . . . , ఇలా ఏవేవో . . . పోస్టర్లు ఎక్కడ చూసినా . . . ఏ రాత్రో వచ్చి గోడలకు అంటించి పోతారు. వాటిని తీసేయడం పెద్దపని. వివిధ పార్టీల వాళ్ళు రకరకాల స్లోగన్లు గోడలపై బండగా రాస్తుంటారు. కొన్ని చోట్ల 'ఇచట పాస్ పోయరాదు' అని రాస్తారు. రెండో రోజు చూస్తే చివరి 'దు' చెరిపేసి ఉంటుంది. 'ఔరా' అని నవ్వుకొని ముందుకు సాగుతాం. ఇదివరకు ఎన్నికల సమయంలో

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

గోడలమీద రాతలకు ఎంతో ప్రాముఖ్యం ఉండేది. కొంతమంది తెలివిమీరి ఆ సమయంలో గోడలను రాసుకోవడానికి అద్దెకిచ్చి, ఎన్నికలయ్యాక మళ్ళీ సున్నాలు వేయించుకునే వాళ్ళు. ఆదాయానికి ఆదాయం, ఇంటికి కొత్త సున్నం. ఇంకేం కావాలి. పల్లెటూళ్ళలో అయితే గోడలకు పిడకలు కొట్టడం చూస్తుంటాం. మారిన కాలం దృష్ట్యా నాగరికత, యాంత్రికత పిడకల బిజినెస్ను దెబ్బ తీసేశాయనే చెప్పాలి.

పాతకాలంలో ఈ గోడలే చిత్రకళను కూడా పోషించాయి. ఇప్పటికీ పర్యాటకుల్ని అలరిస్తున్న అజంతా కుడ్యచిత్రాలు ఇందుకు చక్కని ఉదాహరణ.

ఇంక 'గోడమీద పిల్లివాటం' అని ఓ సామెత ఉంది. గోడమీద ఉండే పిల్లి ఎటైనా దూకవచ్చు. మనుషుల్లో కూడా 'గోపి' లు చాలామందే ఉంటారు. ఎటు లాభదాయకమైతే అటు దూకేయడమే వారి పాలసి. అన్ని గోడల్లోకి 'చైనా గోడ' పెద్దదట. భారతదేశానికేమో హిమాలయలే పెట్టని గోడ మనిషికి కాస్తంత

నీడను, రక్షణను ఇచ్చి, మరుగును కల్పించి, జీవనాన్ని అందంగా మార్చేవి ఈ నాలుగ్గోడలే. అయితే ఏం కొన్ని సందర్భాల్లో 'నాలుగ్గోడల మధ్య ఉండేదాన్ని, నాకేం తెలుసూ ?' అంటూ తమ అజ్ఞానం గురించి వాపోతుంటారు కొందరు. అంతేకాదు, మరికొన్ని సందర్భాల్లో 'గోడలకూ చెవులుంటాయి జాగ్రత్త' అంటారు, ఎవరూ వినకూడని రహస్యాలు మాట్లాడేటప్పుడు. గోడలకు చెవులుండవు కానీ మనుషులే గోడలకు తమ చెవులను ఆన్చి మరీ పక్కవారి గుట్టేమిటో తెలుసుకోవాలని తెగ ఇదైపోతుంటారు.

ఇంటికైతే గోడలు కావాలి. వాటిని వీలైనంత శుభ్రంగాను, కళాత్మకంగానూ ఉంచుకోవాలి. అయితే మనసుల మధ్య మాత్రం గోడలు ఉండకూడదు. మనసుల మధ్య అడ్డ గోడలు మొదలైతే అవి మనుషుల్ని వేరుచేసి తీరుతాయి. కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూసుకుంటే అడ్డుగోడకు అసలు పునాదిరాయే పడదు.

'సెక్రటేరియట్' కండక్టర్ అరిచాడు. ' బాబోయ్ స్టాప్ వచ్చేసింది. గోడా గో బ్యాక్ ... అనుకుంటూ బస్ దిగేశాన

## ముగ్గురమ్మలు

ముగ్గురమ్మలు నాకు
ముద్దుగా వున్నారు
ముగ్గురమ్మలు నాకు
ముచ్చటగ వున్నారు
ఈ ముగ్గురి ప్రేమలో
తలమునకలౌతాను
ఈ ముగ్గురి ప్రేమలో
పరవశిస్తాను
ఈ ముగ్గురి ప్రేమలో
నను మరచిపోతాను
కనిపెంచి గారాముచేసి
మంచిచెడ్డలు నేర్పి
వ్యక్తిత్వము నిచ్చి
కష్టాలనుండి కాపాడి
జీవిత సమరములో
చేయూతనిచ్చి

చేతిలో తాలింపు
కమ్మదనము
ప్రౌఢిలోనిభావాలవెచ్చదనము
కంటిలోనిండిన కరుణదనము
అన్నిటికిమించినప్రేమధనము
స్వంత తల్లికి ఎవరు సాటి?
కల్పించెనిండైనవసతుల
చూపెజీవనభ్రుతికిదారి
కర్త య్యేమహాచరితకు
గంగాగోదావరులనిచ్చె
వింధ్య హిమవంతములనిచ్చె
వ్యాసవాల్మీకులుపుట్టిరిచట
రామకృష్ణులు మెట్టిరిచట
ఆదిశంకరులు నడిచిరిచట
గాంధీగోఖలెలు పోరాడిరిచట
సత్యాహిమ్సలధర్మం
నిష్కామ కర్మ తత్త్వం
విభేదాలసహనం

నూరిపోసింది
అణువణువున
పుట్టిన పుణ్య భూమి!
ఈ యమ్మకు
మించినదెవరుమరి?
అక్షరాభ్యసమయ్యె ఒడిలో
మొదటి మాటలు నేర్చితి
ఎదవిప్పి పెదవులదాటి
కవిత్రయ సాహిత్యం
అన్నమయ్య సంగీతం
అమరశిల్పుల శిలారచన
కృష్ణదేవరాయలపరిపాలన
ప్రకాశం, పట్టాభి, రంగాల
త్యాగం
భాషలోని మృదుత్వం
పలుకులోని మాధుర్యం
అమరావతి, ఓరుగల్లు

కొండవీడు, రాజమండ్రి
నాగార్జునకొండ
వారసుణ్ణి నేను
ఈ తల్లికంటె ఎవరు గొప్ప?
"అమ్మా" యంటిని
"ఏం కావాలి నాన్నా?"
మూడు గొంతుకలు
వినిపించె మృదులంగా
ఎటు పోదు నేను?
ఇటనే వుండిపోనా?
ఎదలోనిప్రేమ
చారిత్రిక గర్వం
పలుకులోని తేనే
ఆస్వాదింతునా?

**నెల్లుట్ల నవీస్ చంద్ర,**
**Toronto**

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

# పిబరే రామ రసం

- **లలిత**

తెలుగు వారిళ్ళల్లో చంటి పాపలు "రామ లాలీ, మేఘశ్యామ లాలీ" అని వింటూ పడుకుని, "కౌసల్యా సుప్రజా రామా" అని వింటూ మేలుకుంటారు. కనీసం తెలుగు వారి కలలు అలా ఉంటాయి. "పిబరే రామ రసం" అనుకుంటూ పానకంకంటే ప్రీతిగా రామ నామాన్ని తాగుతుంటారు. "కట్టె, కొట్టె, తెచ్చె" అని మూడు మాటల్లో రామాయణాన్ని చమత్కారంగా చెప్పినా, లవ కుశ సినిమాలో, సముద్రాల వారు "రామకథను వినరయ్యా", "శ్రీ రాముని చరితమును తెలిపెదమమ్మ" అంటూ రెండు పాటల్లో రమ్యంగా రచించినా, భక్తితో భాగవతాన్ని ప్రజల నోళ్ళలో నానేలా రాసిన పోతన గారు ఆ కావ్యాన్ని "పలికెంచెడివాడు రామభద్రుడట, నే పలికిన భవహరమగునట" అంటూ, శ్రీరామ చంద్రుడికే అంకితమిచ్చినా అది వారసత్వంగా అందుకున్నందుకు అదృష్టం మనదే. తెలుగు భాషకే అందం వచ్చింది, ప్రాచుర్యం పెరిగింది శ్రీరామ భక్తుల సేవ చేత. నమ్మిన వారికి భగవంతుడు, నమ్మని వారికి రమణీయ కావ్య నాయకుడు. ఏది ఏమైనా, తెలుగు సాహిత్యంలో ఆణిముత్యాలకి ఆలవాలం శ్రీరామనామము. రామాయణం, రామ నామ పారాయణం, రామ నామ గానం చేసిన వారు ఎందరో ఉన్నారు, రచయిత్రి మొల్లతో సహా. నాకు తెలిసినంతలో నాకు తెలుగు భాష మీదే కాదు సంగీతం మీద కూడా మక్కువ పెంచినది, ముఖ్యంగా కర్ణాటక సంగీతం మీద మక్కువ పెంచినది రాముడి పాటలు.

పిల్లలకు నేర్పించే మొదటి పాటలలోనే, "ఏనుగు ఏనుగు నల్లన, ఏనుగు కొమ్ములు తెల్లన, ఏనుగు పైన రాముడు, ఎంతో చక్కని దేవుడు" అంటూ రాముడిని పరిచయం చేస్తాము. "పిల్లలూ, దేవుడూ చల్లని వారే" కాబట్టి పసి పిల్లలని వీపున ఎక్కించుకుని ఆడిస్తూ కూడా ఈ పాట పాడతారు. ఐతే, చిన్న పిల్లలు ముద్దు ముద్దుగా నడుస్తుంటే మాత్రం, హిందీలో "ఠుమక్ చలత్ రామ చంద్ర, బాజత్ పైంజనియాఀ" అన్న పాట అప్రయత్నంగా నోటి వెంట వచ్చేస్తుంది, టీవీ రామాయణం ప్రభావం కావచ్చు. తెలుగులో నాకు చిన్ని కృష్ణుడి గురించిన ముద్దు పాటలే తెలుసు కొన్నాళ్ళ క్రితం వరకూ. కానీ అనుకోకుండా రామాచారి గారి సంగీత శిబిరంలో "పట్టరాని ప్రేమ నా పట్టు గొమ్మ రారా, గట్టిగా కౌసల్యకు ముద్దు బెట్ట రారా" అంటూ ముద్దొచ్చే పాట తెలిసింది. "రామభద్ర రారా, రామచంద్ర రారా, తామరస లోచన సీతా సమేత రారా" అంటూ మొదలయ్యే ఆ పాట "ముజ్జగంబులకు ఆది మూల బ్రహ్మ రారా, గజ్జెల చప్పుళ్ళు ఘల్లు ఘల్లుమన రారా" అంటూ, రామచంద్రుడి మీదే కాదు, చిన్న పిల్లల మీద ప్రేమనూ అతిశయింప చేస్తుంది.

"తారక మంత్రము కోరిన దొరికెను ధన్యుడనైతిని, ఓరన్నా" అంటూ భక్త రామదాసు భక్తి పారవశ్యంలో మునిగి తేలాడు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సొమ్ముతో ప్రభువని నమ్మిన రాముడికి నగలు చేయించాడు. కటకటాల పాలయ్యాడు. రాతి గుండెలు కూడా కరిగేలా పాటలు రాశాడు. "పలుకే బంగార మయెనా" అని ప్రార్ధించాడు. "నను బ్రోవమని చెప్పవే సీతమ్మ తల్లీ" అంటూ సీతమ్మకి మొర పెట్టుకున్నాడు, "సీతమ్మకు చేయిస్తి, చింతాకు పతకము రాంచంద్రా" అంటూ లెక్కలు చెప్పి, మళ్ళీ "అబ్బా తిట్టితినని ఆయాస పడవద్దు రామచంద్రా, ఈ దెబ్బలకోర్వక, అబ్బా, తిట్టితినయ్యా రామచంద్రా" అని బాధపడి, "భక్తులందరిని పరిపాలించెడి శ్రీరామచంద్రా, నీవు క్షేమముగ శ్రీరామదాసుని ఏలుము రామచంద్రా" అని బతిమాలుకున్నాడు. "తక్కువేమి మనకు రాముడు ఒక్కడుండు వరకు" అంటూ బాధలోనూ, బయటా రామనామ సంకీర్తనమే చేసి ఆ గానామృతాన్ని మనకి ఇచ్చి వెళ్ళాడు రామదాసు. భద్రాచలంలో శ్రీరాములవారికి చేయించిన నగల మాటేమో కానీ, రామదాసు కీర్తనలు కదా తెలుగు భాషకూ, భక్తి భావనకూ రత్నాల మాలలు. రామదాసు మృదుల హృదయంలో కొలువైన శ్రీరామచంద్రునికి, "మహిత మంగళం".

రామ నామం నిజంగానే చాలా తీయనిది. అది నామ మహిమో, ఆ నామ పారాయణ చేసే వారి పారవశ్య మహిమో మరి. నాకు చాలా ఇష్టమైన త్యాగరాజ కీర్తన "జగదానంద కారకా, జయ జానకీ ప్రాణనాయకా" ఇది దాదాపు అంతా సంస్కృత పదాలతో నిండినదే. అందమైన శబ్దాల ఆగని ప్రవాహం ఈ కీర్తన.

"నగుమోము గనలేని - నా జాలి తెలిసి, నను బ్రోవ రారాదా!శ్రీ రఘువర" అని ప్రార్థిస్తూ, "ఖగరాజు నీ ఆనతి విని వేగ చనలేదో - జగమేలే పరమాత్మా, ఎవరితో మొరలిడుదు" అంటాడు త్యాగరాజు.

నీ వాహనమైన గరుడుడు తొందర పడట్లేదేమో అని అనుమానం వ్యక్తం చేస్తున్నాడు. సామాన్య మానవుడిలా, ఒకింత చంత్కారంతోనూ ఆలోచిస్తూనే, అంతలోనే, "జగమేలే పరమాత్మా, ఎవరితో మొరలిడుదు" అనే భాగం పాడుతున్నప్పుడు వింటే ఆ ఆవేదన గుండెలని పిండేస్తుంది. "మరుగేలరా ఓ రాఘవా" అనే కీర్తనలో "రామ రామ రామ రామా త్యాగరాజ హృద్సదనా" అంటుంటే ఏదో అనిర్వచనీయమైన భావం మనసుని లాగుతుంది.

ఇక, " నా మది తల్లడిల్లగా న్యాయమా రామా" అంటే మళ్ళీ అదే ఆవేదన, ఆరాధనతో కూడిన అభ్యర్ధన. బంటు రీతి కొలువు ఇవ్వమన్నాడు. ఆ బంటు వేషధారణలో "రామ నామ మను వరఖడ్గము, రామ భక్తుడను ముద్ర బిళ్ళ" తనకి శోభనిస్తాయన్నాడు. "నిధి చాల సుఖమో రాముని సన్నిధి సేవ సుఖమో నిజముగ బల్కు మనసా" అని మనసుని అడిగాడు. ఇంకో సారి "అన్ని నీ వనుచు అంతరంగమున తిన్నగా వెదకి తెలుసుకొంటి నయ్య" అని స్పష్టంగానే చెప్పాడు. ఆయన,

ఎంతో సౌమ్యంగా "ఎందరో మహానుభావులు, అందరికీ వందనములు" అని చెప్పినది "భాగవత రామాయణ గీతాది శృతి శాస్త్ర పురాణపు మర్మములను,శివాది షణ్మతముల గూఢములన్, ముప్పది ముక్కోటి సురాంతరంగముల భావంబులనెరిగి భావ రాగ లయాది సౌఖ్యముచే చిరాయువుల్గలిగి, నిరవధి సుఖాత్ములై త్యాగరాజాప్తులైన వారెందరో" గురించి కానీ సామాన్యుల గురించి కాదు. భావ రాగ లయాది సౌఖ్యము పొందడానికి కావలిసినంత సాహిత్య సంగీత సంపదను మనకి ఇచ్చాడు. తెలుగు భాషనూ, కర్ణాటక సంగీతాన్నీ సుసంపన్నం చేశాడు. "రామ రామ" అన్నా, "మరా మరా" అన్నా రాముడు వింటాడంటారు భక్తి, దేవుడు, రాముడి వ్యక్తిత్వమూ అన్నీ ప్రశ్నార్ధకాలే ఐన ఈ కాలంలో కూడా రామ నామ గానామృతాన్ని విని ప్రశ్నలు మరిచి పరవశించవచ్చు


## VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES FOR THE NEW MILLENIUM

**BUSINESS* EXECUTIVE *PROFESSIONAL *PERSONAL**

826 Inman Ave, Edison, NJ 08820
Phone:(732)396-4860, (732) 460-1335 Fax:(732)396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
Website: www.nmfn.com/thogaviswam

Our Financial Services Team is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients(Personal, Business, and Employer) quality Professional, Financial, Investment and Insurance Services. We are associated with the NORTH WESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

INSURANCE PRODUCTS
*Life Insurance
*Insured Savings/Investment Plans
*Disability Income Plan
*Estate/Second-to-die Plan
*Health Insurance Plan
*Long Term Care Plan
*Visitor's Medical Insurance

INVESTMENT PRODUCTS
*Stocks, Bonds, Mutual Funds
*CDs, Money Market Funds
Zero Coupon Bonds

RETIREMENT PLANS
*IRA, SEP IRA, ROTH IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401 (k) Plan

*Funding Options
Securities & CDs

ANNUITIES
*Fixed & Variable
Annuities

## ముళ్ళపూడి వారి "కానుక"

- డా. వైదేహి శశిధర్

లబ్ధప్రతిష్టులైన రచయితలను తలచుకోగానే ఆయా రచయితల రచన, ప్రవృత్తికి సంబంధించిన ప్రత్యేక విశేషాలు మనకి స్ఫురిస్తాయి. బమ్మెర పోతన అనగానే భక్తి, విశ్వనాథ అనగానే సంస్కృతి-సంప్రదాయం, కృష్ణశాస్త్రి అంటే భావకవిత్వం వగైరా. శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ గారిని తల్చుకుంటే మాత్రం చాలా మందికి రెండు విషయాలు గుర్తొస్తాయి. ఒకటి బాపు గారితో ఆయనకున్న అద్వితీయమైన స్నేహం, రెండవది ఆయన హాస్యప్రియత్వం. ఆయన హాస్య ప్రియత్వానికి ఋడుగును మించిన తార్కాణం లేదు. అయితే ఒక్కొక్కసారి ఇలా రచయితలని వారిలో తరచుగా కనబడే ఏదో ఒక విశిష్టత కు కట్టేయడం వల్ల, వారిరచనలలో ఉన్న మరికొన్ని ప్రతిభా విశేషాలను గమనించకపోవడం, గమనించినా వాటికి తగిన ప్రాచుర్యం ఇవ్వకపోవటం వంటి ప్రమాదాలు ఉన్నాయి. ముళ్ళపూడి వారి సాహిత్యం సునిశితమైన హాస్యానికి గీటురాయిగా నిలబడిపోయినా వారి సాహిత్యం లో, ముఖ్యంగా వారి "కానుక" కథలోని ఇతర అద్భుత కోణాల గురించి చర్చించటం ఈ వ్యాసం ముఖ్యోద్దేశం. అంతేకాక వారి 'హాస్య రమణీయం గురించి లోగడ అనేక వ్యాసాలు వచ్చి ఉన్నాయి కాబట్టి మరల ఈ వ్యాసంలో హాస్యసాహిత్యంలో వారి ప్రతిభ గురించి ప్రస్తావించటం లేదు.

హాస్యాన్ని అహ్లాదంగా సునాయాసంగా పండించే శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ గారు భక్తిరసాన్ని అంతే గాఢంగా, ఉదాత్తంగా పండించిన కథ "కానుక". రచనాకాలం 1963.

సాధారణంగా ఆయన వ్రాసే పద్ధతికి, శైలికి భిన్నమైన కథ. ఎక్కడా ఆయన సహజసిద్ధమైన చమత్కారం ఉండదు. హాస్యరచనల ద్వారా ఒక రచయిత రచనా ప్రతిభను అంచనా వేయగలమేమో కానీ, ఆ రచయిత హృదయ సౌకుమార్యాన్ని, ఆర్ద్రతను అంచనా వేయాలంటే కరుణ రసాన్ని, వేదనను ఆవిష్కరించే తీరు ద్వారా మాత్రమే సాధ్యమని నా వ్యక్తిగత అభిప్రాయం. ఆరకంగా చూస్తే రచయితగా ఆయన ప్రతిభాపాటవాలను, వ్యక్తిగా ఆయన స్నిగ్ధ, ఆర్ద్ర హృదయాన్ని అర్థం చేసుకోవటానికి ముఖ్యమైన ఉపకరణం ఈ కథ. అంతేకాదు, రమణ గారి కథలపట్ల, వాటి లక్షణం పట్ల చాలామంది పాఠకుల్లో ఉన్న నిశ్చిత అభిప్రాయానికి భిన్నంగా ఆయన సాహిత్యంలో ఉన్న సృజనాత్మక వైవిధ్యాన్ని, గంభీరతను, అనుభూతి గాఢత్వాన్ని చూపించే కథ "కానుక".

ఈ కథ సారాంశం క్లుప్తంగా: "కానుక" కథలో ప్రధాన పాత్ర గోపన్న. గొప్ప సంగీతకారుడు. స్వరాలను, సంగీతాన్ని ఊహించి పరవశం పొందే కళాతృష్ణ కలవాడు. శ్రీకృష్ణుడి వేణుగానం విన్నప్పటినుండీ ఆ మాధుర్యాన్ని ఆరాధిస్తూ రాత్రి, పగలు గడిపేవాడు. ఇంత చిన్న వెదురు ముక్కలో శ్రీకృష్ణుడు అంతటి అద్భుత సంగీతాన్ని ఎలా పొదిగాడో తెలుసుకునే జిజ్ఞాస తో ఒకరోజు కృష్ణుడి వేణువును తెచ్చుకుంటాడు కూడా. అయితే ఉత్తరీయం చాటున దాచి తెచ్చిన వేణువు అలాగే మాయమవుతుంది. మర్నాడు కృష్ణుడు తనకు ఒక కొత్త వేణువు చేసి పెట్టమని గోపన్నను అడుగుతాడు. అప్పటినుంచీ పాతికేళ్ళుగా వేణు నిర్మాణం లో నిమగ్నమవుతాడు గోపన్న. వేల వేణువులు చేస్తాడు. చేసిన ఏ వేణువు గోపన్నకు నచ్చదు. చివరికి విసిగి పాతికేళ్ళ తర్వాత ఒక వేణువు పరీక్షించకుండానే శ్రీకృష్ణుడికి పుట్టినరోజు కానుకగా తన కొడుకు చేత పంపుతాడు. కాసేపటికి అలసి నీరసంగా పడున్న గోపన్న చుట్టూ గుట్టలు గుట్టలుగా ఉన్న పనికిరావనుకున్న వేణువుల లోంచి ఓ గంటపాటు కనీ వినీ ఎరుగని అద్భుత వేణు గానం వినబడుతుంది. గోపన్న ఆ సహస్ర వేణు నాద స్వరార్ణవంలో ఆనందంగా తేలిపోతాడు. కొంతసేపటికి కొడుకు తిరిగి వచ్చి కృష్ణుడు తనను చాలా ముద్దుచేసాడని, బువ్వపెట్టాడని, తన బుగ్గ మీద ముద్దుపెట్టాడని, కానీ కృష్ణుడు వేణువు వాయించినపుడు అందులోంచి ఏ శబ్దమూ వినబడలేదని చెప్పటంతో కథ ముగుస్తుంది.

ఎంత చక్కటి కథ! మొట్టమొదట ఈ కథ ఎత్తుగడ చూద్దాం.

"ప్రొద్దు వాటారినప్పటి నుండీ మర్రిచెట్లలోంచి ఊడలు, ఊడలుగా దిగజారుతున్న చీకటి, చలమై, చెరువై, చెలరేగిన యమునై, సముద్రమై భూమినంతా ముంచివేసింది

ఆకాశమెత్తున ముంచేసింది. రాధ కంటి కాటుకలా, కృష్ణుడి వంటి నలుపులా, నందుడి ఇంటి చల్లలా చిక్కబడింది."

గొప్పప్రారంభం! ఈ వాక్యాలలో సందేహం లేని అందమైన భావుకత ఉంది. అయితే ఇది కేవలం భావుకత మాత్రమే కాదు. కథౌచిత్యాన్ని పెంచుతూ, కథలోని ముఖ్యవిషయానికి, కథ తాలూకు పరిణామ క్రమానికి పాఠకుడిని అనుసంధానం చేసే భావుకత. కథలో మొట్టమొదట వాక్యంలో, ప్రకృతిని వర్ణించే సందర్భాలను కూడా కృష్ణుడి పరంగా వర్ణించటం ద్వారా కథకు కేంద్ర బిందువైన కృష్ణభక్తి ని మనకు స్ఫురింపజేయటమే కాకుండా కథ పరిణామానికి చక్కని పునాది వేస్తారు. ఇది ఆయన కథౌచిత్యాన్ని సూచిస్తుంది.

మరోవిషయం, వచనం రాస్తూ కవితాత్మకంగా రాయడం కత్తి మీద సాము లాంటింది. సరిగా నిర్వహించకపోతే అటు వచనం, ఇటు కవిత్వం రెండూ పేలవంగా తయారయ్యే ప్రమాదం ఉంది. ఇక్కడ "చక్కగా నిర్వహించటం" అంటే కథా గమనానికి అడ్డంపడకుండా, సందర్భానికి తగిన భావుకత/కవితాత్మకత పూవు లో దారంలా చక్కటి వచనంలో ఒదిగిపోవటం. ఇక్కడ భావుకత అంటే ప్రకృతి వర్ణన, అందమైన విషయాల గురించి చెప్పటం కాదు. చెప్పదలుచుకున్న ఏ విషయాన్నైనా హృదయానికి హత్తుకునేట్లు భావస్ఫోరకంగా చెప్పటం. అలా చెప్పలేని రచన సాహిత్యంలో నిలబడదు.

ఇక్కడ గోపన్నలో మనం చూసే ముఖ్య విషయాలు రెండు.

1. సంగీతప్రియత్వం

2. కృష్ణభక్తి

సంగీతాన్ని కలవరించి, ఊహించి, సాధన చేసి గోపన్న తెలుసుకున్న సత్యం ఏమిటంటే "ఊహ కందే సంగీతంలో పాట కందేది శతసహస్రాంసం ఉండదు" అని. గొప్ప సత్యం. ఇది సంగీతానికే కాదు,అన్ని కళలకూ, సాహిత్యానికీ, జీవితానందానికీ అన్నిటికీ వర్తిస్తుంది కూడా. ఊహ తప్పిస్తే మిగతా అన్నిటికీ సరిహద్దు ఉండనే ఉంది. ఆ ఊహకు కళా రూపం ఇచ్చేసరికి ఏదో ఒక మేరకు ఆకాశమంత ఊహను పరిమితం చేయక తప్పని స్థితి. అందరు కళాకారులూ ఎదుర్కొనే సమస్య. ఇటువంటి సమస్య ను ఎదుర్కొన్న కళాకారుల మనస్థితిని, ఆవేదనను, అలజడిని గోపన్న పాత్ర ప్రారంభంలో చూస్తాం.

గోపన్న లో కనబడే కృష్ణభక్తి నిజానికి ప్రతిఫలాపేక్ష లేని ప్రేమ. బహుశా భక్తి అంటే అదేనేమో - అవధులు లేని ప్రేమ. వేణువు గరుకుగా ఉంటే శ్రీకృష్ణుడి వేళ్ళు కందుతాయేమోనని, ఆయన పెదవులు తాకేచోట వేణువు కఠినంగా ఉందేమోనని, తన వేళ్ళతో వేణువును అరగదీయటం వంటి సంఘటనల ద్వారా గోపన్న ప్రేమను/భక్తిని ఈ కథలో చక్కగా చూపిస్తారు. ఇటువంటి ప్రేమను, భక్తిని అర్థం చేసుకోవటానికి ఆస్తికతతో, మతంతో, మతవిశ్వాసాలతో సంబంధం లేదని నా అభిప్రాయం.

అలాగే గోపన్న పాతికేళ్ళుగా గుట్టలు, గుట్టలుగా వేణువులు తయారుచేయటం, అవి నచ్చక పక్కన బెట్టటం, మళ్ళీ కొత్తవి తయారు చేయటం దీన్ని ఎలా అర్థం చేసుకోవచ్చు? ఒక కళాకారుడు పరిపూర్ణత కోసం పడే తపన గా తీసుకోవచ్చు. నాకైతే పరిపూర్ణత కోసం పడే తపన కంటే కూడా కృష్ణుడికి కానుకగా ఇవ్వదగినంత ఉత్కృష్టమైనదిగా తన కళని అతను భావించకపోవటం కనబడుతుంది. అంటే ఎంతటి నిరహంకారం, వినమ్రత ఉందో తెలుస్తుంది. కళాకారులకి సహజంగా అహం ఎక్కువనే చెప్పాలి. చిన్నలోపాలని ఎత్తిచూపినా, విమర్శించినా తట్టుకోలేరు. అంటే వారి కళ తాలూకు పరిమితులను వారి అహం ఒప్పుకోలేదు. మరి అవధులు లేని సంగీతాన్ని తన ఊహ ద్వారా దర్శించగలిగిన ఇంతటి సంగీతకారుడు తన కళ, శ్రీకృష్ణుడికి కానుకగా ఓ చిన్న వెదురు పిల్లనగ్రోవిని తయారుచేయలేదని సందేహపడటానికి అతని అపారమైన భక్తి, నిరహంకారం తప్ప మరేమీ కారణం కాదు. నిజమైన భక్తి, అహంకారం నిజానికి ఒకే ఒరలో ఇమడవని తెలిసిన విషయమే. ఈ కథలో మనల్ని ఆకట్టుకునే మరో కోణం ఆర్ద్రత. కేవలం కృష్ణుడికి "కానుక" ఇవ్వటం కోసం పాతికేళ్ళుగా తన జీవితాన్ని మరిచి, ఆఖరికి తల్లిలేని పిల్లవాడి ఆలనాపాలనా కూడా పట్టించుకోకుండా వేణు నిర్మాణంలో మునిగిపోవటం మనకు జాలిని కలుగజేస్తుంది. గోపన్న కొడుకు – చిన్న గోపన్న పాత్ర ప్రవేశం నుండీ మన

హృదయం కరుణతో నిండిపోతుంది. ఆ పసివాడు తండ్రిని “బువ్వ దిను రా” అని పిలవడం, తండ్రి తినకపోతే ఆరాట పడటం, ఎన్నడూ లేనిది తండ్రి తనను దగ్గరికి తీస్తే గుబులు పడటం, తనను చిన్నికృష్ణుడిలా అలంకరించి తండ్రి భక్తిపారవశ్యంతో నమస్కరిస్తే బావురుమంటం, వేణువుల గుట్టల మధ్య ఉదయం నుంచీ సాయంత్రం దాకా తండ్రి కూర్చుంటే చెదిరిన జుట్టుతో, నలిగిన బట్టలతో, ఆకలితో, నీరసంగా తండ్రి ఎదుట దిగాలుగా కూర్చోవటం ఇవన్నీ పాఠకుల హృదయాల్ని ద్రవింప జేసే ఆర్ద్రమైన సంఘటనలు .

ఈ కథ అంతా ఒక ఎత్తు అయితే ఈ కథ ముగింపు మరో ఎత్తు. అత్యద్భుతమైన ముగింపు. పాఠకుల ఊహకు అందని ముగింపు. నందుని ఇంట్లో శ్రీకృష్ణుడు వేణువు వాయిస్తే ఆ వేణువు లోంచి ఏ రాగమూ పలకదు కానీ గోపన్న గుడిసెలోని సహస్ర వేణువులలోంచి ఓ గంటసేపు వేణుగానం వినబడుతుంది. ఈ ముగింపు ఈ కథకు ఒక కళాత్మకతను అద్దిన ముగింపు. ముఖ్యంగా కృష్ణుడు అంటేనే మాయ ఆవరించుకున్న పౌరాణికపాత్ర. ఈ పాత్ర చుట్టూ అల్లిన కథకు ఈ ముగింపు చక్కటి ఔచిత్యాన్ని, హంగు ను ఇచ్చింది. అంతేకాదు కృష్ణుడి కరుణాహృదయాన్ని సూచించే ముగింపు కూడా. ఇక్కడ కృష్ణుడికి ప్రధానం వేణువు కాదు, వేణువును స్వీకరించటం ద్వారా గోపన్నను సంతోషపెట్టటం. కృష్ణుడు వేణువు స్వీకరించటం గోపన్న సంతోషం కోసం కాబట్టే వేణుగానం నందుని ఇంట్లో మొదలైనా గోపన్న గుడిసెలో మాత్రమే వినబడుతుంది. తన కానుక స్వీకరింప బడిందని గోపన్నకు తెలియటం మాటలద్వారా కాదు, అద్భుతమైన సంగీతం ద్వారా! అంతేకాదు కృష్ణుడికి తగిన వేణువులు కాదని గోపన్న వదిలేసిన ప్రతి వేణువు లోంచి అత్యద్భుత సంగీతం వినబడుతుంది. అంటే గోపన్న చేయి తగిలిన ప్రతి వేణువును శ్రీకృష్ణుడు శిరోధార్యంగా ఎప్పుడో స్వీకరించాడు శ్రీకృష్ణుడికి తగిన వేణువు తయారుచేయలేనని అనుకోవటంలో గోపన్న భక్తి, వినమ్రత ఉంటే, గోపన్న చేసిన ప్రతి వేణువును ఆప్యాయంగా స్వీకరించటం లో శ్రీకృష్ణుడి ప్రేమ, కరుణ, ఔదార్యం ఉన్నాయి. ఈ సంఘటన ద్వారా భక్తుడిలోనూ, భగవంతుడిలోనూ ఉన్న ఉదాత్తతను రమణగారు చక్కగా ఆవిష్కరించారు. నిజానికి ఇక్కడ వేణువు ను పరిపూర్ణ భక్తికి, అంకితభావానికి సంకేతంగా రమణగారు సూచించారు. కథ మొదట్లో గోపన్నకు సంగీతమే పరమలక్ష్యంగా మొదలైనా, చివరకు ఆ సంగీతం భక్తిభావప్రకటనకు సాధనమవటం గోపన్న పాత్ర కే కాకుండా కథ కు కూడా చక్కని ఉదాత్త పరిణామం గా భాసిల్లింది .

“కథా రమణీయం“ రెండవ సంపుటం లో చేర్చిన ఈ కథకు బాపుగారు వేసిన బొమ్మ గురించి మాట్లాడకుండా ఈ సమీక్ష పూర్తికాదు. ”కానుక” కథ తాలూకు ఆత్మను తన కుంచె కొనలలో అద్భుతంగా వడిసిపట్టుకున్నారు బాపు. మోకాలిమీద గడ్డం ఆనించి కూర్చున్న చిన్న గోపన్న, వేణువుల మధ్య అలిసిపోయిన పెద్ద గోపన్న, వారి మధ్య వెలుగుతున్న నెగడు చివరలలోంచి వ్యాపిస్తున్న వీచికలు, క్రమక్రమంగా వేణువు వాయిస్తున్న కృష్ణుడి రూపాన్నిఅందంగా సంతరించుకోవటం మన దృష్టి ని పట్టి నిలుపుతుంది. కళాత్మకమైన కథకు అంతే కళాత్మకమైన బొమ్మ.

నిజానికి ఈ కథ నేను నా హైస్కూల్ రోజులలో మొదటసారి చదివాను. మళ్ళీ రెండువారాల క్రితం చదివాను. ఇప్పటికీ కథ చదివినప్పుడు అదే ఆనందం. ఒక రకంగా చూస్తే ఇప్పుడు మరింత ఆనందాన్ని ఇచ్చిందేమో కూడా. దాదాపు ఇరవై ఏళ్లకు పైగా వ్యవధి తర్వాత కూడా ఒక కథ పాఠకుల లో అటువంటి స్పందన కలుగజేయటం ‘మంచి కథ “అనడానికి తార్కాణంగా తీసుకోవచ్చు. శ్రీ ముళ్ళపూడి వెంకట రమణ గారు ఇటువంటి శైలిలో మరిన్ని రచనలు చేయకపోవటం కేవలం మన దురదృష్టం. **(June 27, 2011 బ్రిడ్జి వాటర్ లో జరిగిన సాహితీ సదస్సులో చేసిన ప్రసంగం).**

---

"ఎంతోయ్ ఒక్కో అరటిపండు?" అడిగాడు శివకోటి పండ్లు అమ్మేకుర్రాడిని. "ఒక్కోటి రూపాయి సార్" చెప్పాడతను. "ముప్పావలా కిస్తావా?" "ముప్పావలాకు తొక్కవస్తుంది." "సరే.... అయితే ఈ పావలా తీసుకుని తొక్క నువ్వుంచుకుని పండు నాకివ్వు" అన్నాడు శివకోటి

## పలనాడు వెలలేని మాగాణిరా

- సి. ఎస్. రావ్

స్వానుభవంలో ఎన్నిసార్లు గొంతెత్తి పాడుకున్నా తనివి తీరని గేయాలు మూడే మూడు. మొదటిది పులుపుల శివయ్య గారి "పలనాడు వెలలేని మాగాణిరా"; దీనిని బాలడ్ గా భావించవచ్చు. రెండవది దాశరధి గారి "మాట్లాడని మల్లెమొగ్గ మాదిరిగా నడచిరా'; మూడవది శంకరంబాడి సుందరాచారి గారి "మా తెలుగుతల్లికి మల్లెపూదండ". ఈ మూడు గొప్ప సాహిత్యస్థాయిని అందుకుని రసప్రవాహాలుగా సాగే రచనలు. శివయ్యగారి బాలడ్ లో అస్పష్టత గానీ, అన్వయకాఠిన్యం కానీ ఉండదు. గొప్ప రెమినిసెంట్ ఫెర్వర్ తో ఉజ్వలమైన చరిత్రని ఇవోక్ చేస్తుంది. దాశరధి గారి గేయంలో తిలక్ గారు చెప్పిన "ట్రాన్స్పరెంట్ చీకటి" లాంటి అందమైన అబ్స్క్యూరిటీ అక్కడక్కడ ఉంటుంది. గొప్ప ఇమాజినేటివ్ ఇంటెన్సిటీ తో సుందరమైన భౌతిక జగత్తును, మనఃప్రపంచాన్ని మన కళ్ళముందు నిలుపుతుంది. సుందారాచారిగారు రాసినది ఈ ఒక్క గేయమే నని చెబుతారు. కానీ కలకాలం నిలిచిపోయే రచన. తెలుగు నదుల గలగలలు, తెలుగు తేజం ధగధగలు, తెలుగు కవుల మధురిమలు, తెలుగు నేల పసిడిపంటల మిసమిసలు ఆహ్లాదంతో కూడిన ఒక ఔద్ధత్యానుభూతిని పాఠకుల హృదయాలలో కలిగిస్తవి. కవితా శక్తిలో మూడూ మూడే. ఇవి సాహితీ ప్రియులని మంత్రముగ్ధుల్ని చేస్తాయి. ఇప్పుడు మనం సమీక్షించబూను కున్నది పులుపుల శివయ్యగారి "పలనాడు వెలలెని మాగాణిరా."

శివయ్య గారు (1910-1976) కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని మనసా, వాచా, కర్మణా నమ్మి గొప్ప నిబద్ధతతో తమ జీవితాల్ని మలచుకున్న వెనుక తరం కు చెందిన ఉద్యమకారులలో పేరెన్నిక గన్నవారు. గుంటూరు జిల్లా, వినుకొండ నుండి పేదలకు నిజమైన ప్రతినిధిగా ఎమ్మెల్యే గా ఎన్నుకోబడ్డ నిరాడంబర నాయకులు. నేను రెండు మూడు సార్లు వారిని చూసే అవకాశం కలిగింది. ఇస్త్రీ చెయ్యని ముతక ఖద్దరు పంచె, లాల్చీ, పై పంచె తో సన్నగా, కొంచెం బట్టతలతో, ప్రశాంత వదనంతో, చామనచాయ రంగులో, వివేకం, వినయం, అదొకరకమైన జాలితో నిండిన మెలంకలీ ఉట్టిపడే కళ్ళతో ఆకట్టుకునే మూర్తిత్వం వారిది. జగమెరిగిన నిస్వార్ధ సేవాతత్పరత, సిద్ధాంత నిబద్ధత చూసేవారికి ఆయనపై అపారమైన గౌరవభావాన్ని కలిగిస్తవి. శివయ్య గారు ఎమ్మెస్సీ డిగ్రీ తీసుకున్నారు. ఆ రోజుల్లో శివయ్యగారి పేరు వింటే వావిలాల గోపాలకృష్ణయ్య గారు, గోపాలకృష్ణయ్య గారి పేరు వింటే శివయ్యగారు గుర్తుకొచ్చేవారు. ఇక సుందరయ్య గారు సరేసరి. మరి ఈనాడు ? ఈనాడుకు తగిన వారే.

"పలనాడు వెలలేని మాగాణిరా" ను 1945 ప్రాంతంలో శివయ్య గారు వ్రాశారు. వ్రాసినదగ్గరనుండి పండితులు, సామాన్యులు అనే భేదం లేకుండా బహుళ జనాదరణ పొందిన రచనే అయినా, అది అచ్చయ్యింది 1978 లో. శివయ్యగారు 1976 లో చనిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం గుంటూరు జిల్లా శాఖ వారు ఈ బాలడ్ టైటిల్ తో, ఇదిగాక ఇంకా 17 గేయాలు వారు వ్రాసినవి కలిపి గ్రంధంగా ప్రచురించారు. తక్కిన 17 గేయాలలో కొన్ని శ్రీశ్రీ ఫక్కీలో వ్రాయబడ్డట్టు అనిపిస్తుంది. కానీ పలనాడు మీది ఈ బాలడ్ తన సొంతు గొంతుక నుండి హిమాలయ శృంగాల మీదుగా దూకిన గంగోత్రిలా కవితా రస ఝరియై ఎత్తుపల్లాల మీదుగా హుందాగా, అందంగా, నిండుగా, మధురంగా సాగిన ప్రవాహంలా ఆద్యంతం ఆకట్టుకుంటుంది. భావావేశం, రసధార, ఔచిత్యశోభ, అబ్బురపరిచే నిర్మాణ రామణీయకత, నిరలంకారమైన స్వచ్ఛమైన సౌందర్యం, ఒక్క వ్యర్ధ పదం, కూడా లేని సొగసైన పదాల కూర్పు చదువరులను తన్మయులని చేస్తాయి. బలీయమైన ఆవేశానికి లోను చేస్తాయి. ఒక మహా గొప్ప చేనేతకళాకారుడు నేసిన కలనేతపట్టు వస్త్రంలో ద్యోతకమయ్యే సౌందర్య నైపుణ్యం ఈ గేయ రచనలో కనబడుతుంది. కలనేతపట్టు వస్త్రం అని నేననడం యాదృచ్ఛికం కాదు. పలనాడు ప్రాంతపు నైసర్గికస్వరూపాన్ని, చారిత్రక వైభవాన్ని, పరంపరగా సాగి వస్తున్న సంస్కృతీ, సంప్రదయాలని పలనాటి ప్రజల జీవలక్షణాల్ని దేనికి దానిని విడదీయరాని విధంగా సమ్మోహనంగా సమన్వయిస్తూ, వీటన్నిటినీ మహా రసవత్తరంగా ప్రతిఫలింపచేస్తూ చేయబడ్డ

రచన ఇది. ఈ ఒక్క బాలడ్ చాలు పులుపుల శివయ్యగారిని ఎంత గొప్ప కవుల సరసనైనా సగర్వంగా ఆసీనులని చేయటానికి.

ఈ బాలడ్ లో శివయ్యగారి రచనా శిల్ప సౌందర్యం, ఔచిత్యం ఆద్యంతం ప్రస్ఫుటంగా కనిపిస్తవి. పలనాటి ప్రజల ప్రధాన జీవ లక్షణం పౌరుషం. శివయ్యగారు దీనిని మొదటి చరణంలోనే ఆవిష్కరిస్తారు:

"శాతవాహన తెలుగు చక్రవర్తుల శౌర్య
మిదెబ్రాహ్మ్య మిదెక్షాత్ర మన్న గర్జా ఘోష
పులకలే యెత్తించెరా పలనాట
పౌరుషమ్మే పొంగెరా! "

ఆదిలోనే సువిశాలమైన సామ్రాజ్య నిర్మాతలుగా శాతవాహనుల నుదహరించటం తోనే, శౌర్యం, క్షాత్రం, పౌరుషం కీ నోట్ పదాలుగా పలనాటి ప్రజల మౌలికమైన జీవలక్షణాలుగా స్ఫురింపచేయటంలోనే ఈ బాలడ్ గొప్ప మొమెంటం తో ప్రారంభమవుతుంది. అలా ప్రభవించిన మొమెంటం పంక్తి పంక్తికీ చరణ, చరణానికీ, "ఇంతింతై వటుడింతై" అన్నట్లు బలోపేతమై వైభవంగా జైత్రయాత్ర సాగినట్లు సాగుతుంది. ఇది గొప్ప కవితా కళాత్మక ఎత్తుగడ. ఇంతకు క్రితం చెప్పుకున్నట్లు వివిధ రంగాలలో పలనాటి ప్రజల అమోఘమైన ప్రాభవాన్ని ఒకదాని వెంట మరొకటి ఆవిష్కరిస్తాయి, ఈ రచనలోని చరణాలు.

ఈ బాలడ్ యొక్క సమగ్రమైన సౌందర్యాన్ని పాఠకుల అనుభవం లోకి తీసుకరావటానికి అవసరమనే భావంతో అతి క్లుప్తంగా దీనికి సంబంధించిన వివరాలు తెలుసుకుందాం. పలనాడు ప్రాంతం అంటే గుంటూరు జిల్లాలో వెనుకటి గురజాల తాలూకా క్రింద ఉన్న సువిశాల ప్రదేశమంతా వస్తుంది. గురజాల తాలూకా చాలా పెద్దదని, పరిపాలనా సౌలభ్యం కోసం మాచర్ల, గురజాల తాలూకాలగా రెండుగా విభజించారు. ఆ తర్వాత మండలాలు వచ్చాయి. పలనాడు ప్రాంతం అంటే నాగార్జున సాగర్ నుండి నర్సారావుపేట వైపు ఉన్న గుత్తికొండ, గుళ్ళపల్లి వరకూ నల్లమల అడవుల నానుకుని ఉన్న వెల్దుర్తి, గుండ్లపాడు, శ్రీగిరిపాడుల నుండి సత్తెనపల్లి దగ్గరి పిడుగురాళ్ళ వరకూ విస్తరించిన ప్రాంతం అంతా వస్తుంది. పల్నాటి చరిత్రను పల్నాటి భారతంగా వ్యవ హరించటం ఉంది. కారణం, కౌరవ, పాండవుల లాగానే అన్నదమ్ముల పిల్లలయిన నలగామరాజు గురజాల రాజధానిగా నాగమ్మ మంత్రిత్వంలో, మలిదేవరాజు మాచెర్ల రాజధానిగా బ్రహ్మనాయుని మంత్రిత్వంలో రాజ్యాలు చేయటం, శకుని లాంటి నాగమ్మ దుర్బోధ వల్ల నలగామరాజు మధ్య, మలిదేవరాజు మధ్య వైషమ్యాలు పెరగటం, కౌరవ పాండవుల మధ్య శకుని కుతంత్రం వల్ల వచ్చిన మాయ జూదం లాగానే వారిద్దరిమధ్య మోసపూరితమైన కోడిపందాలను నాగమ్మ కుతంత్రం వల్ల రావటం, రాజ్యాలోడ్డటం, మలిదేవరాజు మోసానికి గురై ఓడిపోవటం, రాజ్యాన్ని గోల్పోయి అరణ్యవాసంగా మండాది దగ్గరి అడవుల్లోని మేడపి దగ్గర ఏడు సంవత్సరాలు గడపటం, ఆ తరవాత వారి రాజ్యాన్ని వారికివ్వవలసిందని రాయబారం పంపడం, నాగమ్మ మాయ మంత్రాంగానికి గురైన నలగామరాజు తిరస్కరించటం, పర్యవసానంగా చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయిన పల్నాటి యుద్ధం 1180 ప్రాంతంలో కారంపూడిలో జరగటం, బాలచంద్రుడు రణరంగంలో వీరవిహారం చేయటం, అభిమన్యునిలా బాలచంద్రుని శౌర్య, ధైర్య, సాహస, పరాక్రమాలు ఆయన చేసిన మహాయుద్ధంలో ఆచంద్రార్కంగా నిలచిపోవటం, ఆయన వీరమరణం పొందటం, బ్రహ్మనాయుడే స్వయంగా పోరాడి శత్రువులను నిశ్శేషంగా వధించటం (నాగమ్మను మినహా), ఆ తర్వాత ధర్మరాజులా నిర్వేదం పొంది పాండవులు స్వర్గారోహణం చేసినట్లుగా తపస్సుకోసం గుత్తికొండ బిలంలోకి ప్రవేశించటం .....ఇవన్నీ చూస్తుంటే భారతయుద్ధం పునరావృతం అయినట్లు గా కనిపిస్తుంది.

పలనాడు ఆనాడే విశ్వవిఖ్యాతి గాంచిన శిల్పకళా విన్యాసానికి జీవగడ్డై వెలసింది.

"తొలిసంజ దీక్షతో తెలుగు శిల్పుల చేతి
పోగరలు మలచిన బుద్ధయుగ జీవితము
నవశిల్ప రతనంబు రా, పలనాట
నాగార్జునుడి కొండరా!"

ఒక్క"తొలిసంజ దీక్షతో" అన్న పదబంధంతో తపస్సులా, ఏకైక జీవితాదర్శంగా, ఏకాగ్రతతో బుద్ధుడి జీవిత విశేషాల్ని కళాఖండాలుగా చెక్కే శిల్పులను చూపిస్తారు, వారి పోగరలు చేసే శబ్దాల్ని హృద్యంగా వినిపిస్తారు, కొండప్రాంతంలోని తొలిసంజ

పిల్లతెమ్మెరలు తెచ్చే చల్లదనాన్ని ఇచ్చే హాయిని మన అనుభవం లోకి తెస్తారు.

"బౌద్ధనాగార్జునిని బుద్ధవిజ్ఞాజ్యోతి
వరమహా యానమై వసుమతిని ప్రవహింప
హెచ్చుతగ్గులు సమసెరా పలనాట
విజ్ఞాన ప్రభ వెలిగెరా!"

ఆచార్య నాగార్జునిని ఆధ్వర్యంలో నాగార్జున కొండలో ప్రపంచప్రఖ్యాతి గాంచిన విశ్వవిద్యాలయం ఉండేదని వేలమంది విద్యార్థులు దశదిశలనుండి జ్ఞాన సముపార్జనార్థం వచ్చేవారనేది చారిత్రక సత్యం. అంతే కాదు, సంఘంలో అందరూ సమానులే అన్న గొప్ప మానవీయ విలువలు ప్రభవిల్లిన రోజులవి.

"వర్ణధర్మాలన్న ఉక్కుచట్రము పగిలి
మాల కన్నమదాసు మనసైన సుతుడుగా
వీరవైష్ణవ మొచ్చెరా ,పలనాట
బ్రహ్మన్న కలిగీతలో!"

వర్ణవ్యవస్థకు వ్యతిరేకంగా, మానవీయతే మహా ధర్మంగా సమానత్వమే అసమానమైన నైతిక విలువగా బ్రహ్మనాయుడి నాయకత్వంలో గొప్ప సంఘసంస్కరణోద్యమం వచ్చింది. ముందుతరాల వారికి మార్గదర్శకమయింది. తానారాధించే శ్రీ చెన్నకేశవస్వామివారి సాక్షిగా సమానత్వం బ్రహ్మనాయునికి నిబద్ధతతో కూడిన మనోధర్మమయింది. "మాలకన్నమదాసు మనసైన సుతుడట": సమానత్వాన్ని అంత సహజ గుణంగా, ప్రేమాస్పదం గా, బ్రహ్మనాయుని తర్వాత ఆచరించిన మహనీయులెంతమంది ఉన్నారు, ఇన్ని శతాబ్దాలలో?
ఆతర్వాత యుద్ధం అనివార్యమయింది .

"మగువ నాగమ్మతో మాయ యుద్ధము వచ్చి
మగువ మాంచాల తా మగని రణమున కంప
వీరవనితలు పుట్టిరీ , పలనాట
శౌర్యముగ్గులు పెట్టిరీ!'

ఆత్మగౌరవం కోసం, స్వాతంత్ర్యం కోసం, ధర్మం కోసం త్యాగం చేసే మహోదాత్త గుణం చక్కగా చెప్పబడింది.

"బాలచంద్రుని కత్తి పదును మెరపులు మెరసి
తరలి కారంపూడి ధర్మరణరంగాన
వీరరక్తము చిందెరా, పలనాట
నాగులేరై పారెరా!"

బాలచంద్రుని కత్తి పదును మెరుపులు మెరవటం వీరావేశ ప్రధానమైన గొప్ప రసాత్మక ప్రయోగం. నాగులేరు కారంపూడి నుండి దాచేపల్లి మీదుగా ప్రవహించి కృష్ణా నదిలో కలుస్తుంది. పల్నాటి యుద్ధంలో అది రక్తప్రవాహమయిపోయింది. ఎంతచక్కగా శివయ్యగారు చరిత్రను, నైసర్గికతను, యుద్ధభీభత్సాన్ని సమన్వయం చేసారు!

"బాలచంద్రుని కదన కౌశలము కథలల్లి
శ్రీనాధ కవిరాజు చంద్రవంకకు చెప్ప
ఎదకరిగి ప్రవహించెరా, పలనాట
ఎత్తిపోతల దూకెరా!"

ప్రస్తుత స్థితిని దృష్టిలో ఉంచుకుని చూస్తే చంద్రవంక జన్మస్థలం మా ఊరే. అంటే మాచర్ల దగ్గర ఆత్మకూరు. మా ఊరిలో చెరువు చాలా పెద్దది. దానికంటే పెద్దది ఒక కంభం చెరువే నంటారు. ఏడుకొండవాగులొచ్చి మా చెరువు ముంచెత్తుతవి. దాని పొర్లుకట్ట కిందనుండే చంద్రవంక ప్రారంభం. 1901లో మా ఊరి చెరువు నిర్మాణం జరిగిందని చెబుతారు. అంతకు పూర్వం చంద్రవంకగా పిలవబడేది పైన పేర్కొనబడిన ఏడు కొండవాగులు కలిసి పారే నది. చంద్రవంక ఎప్పుడూ సన్నగా పారే జీవనదే. వర్షాకాలం మాత్రం ప్రళయప్రవాహమైపోతుంది. మాచర్ల మీదుగా ప్రవహించి ఎత్తిపోతల కొండలమీదనుండి జలపాతమై నిర్లక్ష్యంగా దూకుతుంది. శ్రీనాధుడు పల్నాటివీరచరిత్ర వ్రాసారు. పల్నాటియుద్ధంలో బాలచంద్రుడి శౌర్యాన్ని, వీరమరణాన్ని శ్రీనాధుడు చెప్పగా విని పల్నాటిప్రజలచే మాతృమూర్తిగా చూడబడే చంద్రవంక స్త్రీ సహజమైన పుత్రప్రేమ, భరించలేని పుత్రశోకంగా మారి ఎదకరిగి దుఃఖావేశంతో కన్నీటిప్రవాహమై ప్రాణత్యాగంకోసమేమో నన్నట్లు ఎత్తిపోతలకొండలమీదనుండి దూకింది. ఎంతటి రమ్యమైన, అసమానమైన, కరుణరసప్రేరితమైన భావన! చరిత్ర, నైసర్గికస్వరూపం, కరుణామయమానవ నైజం, శ్రీనాధుని గుండెలు పిండే కవితా శక్తి ఎంత అందంగా, ఎంత శిల్పచాతుర్యంతో, ఎంతరసాత్మకంగా సమన్వయింపచేసారు శివయ్యగారు.

భట్టుమూర్తిగా పిలవబడే రామరాజ భూషణుడు శ్రీ కృష్ణదేవరాయల ఆస్థాన కవీశ్వరులలో ఒకరు. "రాయలవారి అష్టదిగ్గజాలలో భట్టుమూర్తి ఒకరని పండితలోకం చెప్పుకుంటుంది కానీ అందుకు ఆధారాలు తక్కువ" అని అంటారు ఆరుద్ర గారు తన "సమగ్రాంధ్రసాహిత్యం" లో రెండవ సంపుటిలో (పేజీ 322). ఏది ఏమైనా ఈ గేయం యొక్క సౌందర్యానికి వచ్చిన లోపం లేదు. భట్టుమూర్తి "హరిశ్చంద్ర నలోపాఖ్యానం" అనే గొప్ప ద్వ్యర్థి కావ్యాన్ని వ్రాసారు. ఈ కావ్యంలోని ప్రతి పద్యం అటు హరిశ్చంద్ర చక్రవర్తి గాధకు, ఇటు నలమహారాజు గాధకు గొప్ప సమన్వయం కుదిరే విధంగా వ్రాయబడింది. ఇది మన భాషలో గొప్ప శ్లేషకావ్యం. ఇది సామాన్యమైన విషయం కాదు. సామాన్యమైన ప్రతిభ కాదు. అంతేకాదు, ఆయన ఒక ఘటికలో నూరు శ్లోకాలు చెప్పగలిగేవారట. ఈ భట్టుమూర్తిగారి స్వగ్రామం పలనాడు లోని భట్టువారి పల్లె. ఈ విషయమై కూడా కొంత వివాదం ఉంది. ఆరుద్రగారి ప్రకారం కడప జిల్లాలోని పులివెందుల దగ్గరి భట్టుపల్లె భట్టుమూర్తిగారి స్వస్థలం అయిఉండవచ్చు అని అంటారు.

'కృష్ణరాయల సభా కవిదిగ్గజాలలో
ఘటికాశతగ్రంధ కరణధుర్యుండైన
భట్టుమూర్తే వెలసెరా, పలనాట
ప్రౌఢ శ్లేషలు పల్కెరా!"

తరువాత ఆంగ్లేయులు ఈస్టిండియా పేరుతో భారతదేశానికి వ్యాపార నిమిత్తం రావడం, క్రమక్రమేణా, సంస్థానాధీశులమధ్య వైషమ్యాలు పెంచి అనైక్యతను పోషించి పరమ దుర్మార్గంగా భారతదేశాన్ని క్రమించుకోవటం, స్వాతంత్ర్య పోరాట యోధులను, బందీలను చేయటం అందరికీ తెలిసినదే.

"కలిమి బలిమీ గల్గు కర్షకుల సీమలో
కానికాలం వచ్చి కలహములు చెలరేగ
కుంఫిణీ వాడొచ్చెరా, పలనాట
ఖైదుకొట్టులు కట్టెరా"

"కుంఫిణీ వాడొచ్చెరా" అనడం మంచి అర్ధవంతమైన ప్రయోగం. గొప్ప ఇవొకేటివ్ పవర్ ఉన్న ప్రయోగం. ఏదో బూచి వాడొచ్చినట్లు, దొంగవచ్చినట్లు, దుష్టమాంత్రికు డొచ్చినట్లు, దుష్టశక్తి ఏదో దేశానికి అరిష్టంగా ప్రవేశించినట్లు ధ్వనింప చేస్తుంది. వారిమీద ఏహ్యాభావాన్ని చక్కగా స్ఫురింప చేస్తుంది. అటువంటి వాళ్ళు వచ్చీ రాగానే చేసే పని ఖైదుకొట్టులు కట్టడం. గొప్ప ఔచిత్యశోభ ఉంది, ఇలా చెప్పటంలో. బాలడ్ నిండా ఇలా ఔచిత్యానికి అంతు లేదు.

"దాస్యమూ దోపిడీ దారిద్ర్యమూ హెచ్చి
పాడిపంటల మేలి బంగారు నాతల్లి
కరువుకాటకమొచ్చెరా, పలనాడు
కంటనీరెట్టిందిరా!"

దేశదుస్థితిని ఆర్ద్రంగా చెప్పిన తీరు అమోఘం. చరణం నిండా జాతి దైన్యం, దేశభక్తి తొణికిసలాడుతుంటవి.

"ఒక్క సుముహూర్తాన ఉవ్వెంగి భరతోర్వి
స్వాతంత్ర్య సమరాన సింహనాదం సేయ
మేరుపైనిలచిందిరా, పలనాడు
ముందుండిపోరిందిరా!
కన్నెగంటి హనుమంతు కోరమీసము త్రిప్పి
పలనాటి ప్రజలచే పన్నులెగబెట్టించె
బలియిచ్చె హనుమంతునూ, పలనాడు
పరప్రభుత్వపు గుండ్లకూ"

"ఉవ్వెంగి భరతోర్వి" చాలా గొప్ప పదప్రయోగం. ఆ రెండు చిన్న మాటల్లో ఆసేతుహిమాచల పర్యంతం గొప్ప కర్మయోగి గాంధీ మహాత్ముని అనితరసాధ్యమైన నాయకత్వంలో భారతీయులందరూ స్వాతంత్ర్యపోరాటంలో సర్వత్యాగాలకూ సిద్ధమై ఒక మహా ప్రవాహవేగంతో ముందుకు దూసుకు పోవటాన్ని ఈ మాటలు స్ఫురింపచేస్తాయి. పలనాడు ఈ మహాపోరాటంలో మేరుపై నిలిచింది. ముందుండి అవిశ్రాంతంగా పోరాడింది. ఆ రోజులలో అడవులలో పశువులను మేపుకుంటే బ్రిటిష్ వాళ్ళకు "పుల్లరీ" అనే పన్ను కట్టాలట. ఈ పన్నేగాక మరే ఇతర పన్నులను కన్నెగంటి హనుమంతు గారి నాయకత్వంలో పలనాటి ప్రజలు కట్టలేదు, శాసనోల్లంఘనస్ఫూర్తితో. దుర్గికి ఆరేడు మైళ్ళదూరంలో ఉన్న మించాలపాడు గ్రామ కాపురస్తులు హనుమంతు గారు. కొందరు దేశద్రోహులు ఆచూకీ అందిస్తే, బ్రిటిష్ ప్రభుత్వం కన్నెగంటి హనుమంతు గారిని కనుగొని కాల్చి చంపింది. వీర హనుమంతు తనప్రాణ త్యాగంతో అమరులై

బాలచంద్రుని సరసన పలనాటి ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. మా చిన్నతనంలో కన్నెగంటి హనుమంతు అంటే మాకొక మహావీరుడు. ఆయన శారీరక బలాన్ని గురించి, ధైర్య సాహసాల గురించి, ఉద్యమనిర్మాణ సామర్థ్యం గురించి పెద్దలు కథలుకథలుగా చెప్పేవారు. నా చిన్నతనంలో వారి కుమార్తెను ఓబులేసునిపల్లెలో వాళ్ళ బజారుకు వెళ్ళినప్పుడల్లా దూరంగా నుంచుని చూసేవాణ్ణి. ఆమె వయస్సు అప్పుడు 45-50 సంవత్సరాల మధ్య ఉండవచ్చు. ఆమెను చూస్తే ఆమె తండ్రి వీర హనుమంతుగారిని చూసినట్లే ఉండేది. గర్వంగా ఉండేది.

"ఆనాటి పౌరుషాలానాటి విక్రమా
లానాటి వైభవాలానాటి సంస్కృతుల్
ఈనాటికీ చరితలోనా, పలనాడు
వెలయించె బంగారుతో.
వెనుకతరములవారి వీరచరితల సిరులు
నార్వోసి త్యాగంబు నీర్వెట్టి పెంచరా!
విరిసి సుఖములు పండురా, పలనాడు
వెలలేని మాగాణిరా!"

మన పూర్వులు చేసిన త్యాగాలకు మనమెప్పుడూ ఋణపడే ఉంటాము. వారి ఆశయాలను ఇంకా ముందుకు తీసుకపోయే నైతికబాధ్యత మనది. ఎంతచక్కని మెటఫర్స్ తో ఈ నీతిని ప్రబోధిస్తూ, ఈ బాలడ్ ను ఎంతో అందంగా ముగిస్తారు శివయ్య గారు.

సచ్ఛీలులైన గొప్పకవుల మాటలు ఊరక పోవు. శివయ్యగారు ఈ బాలడ్ వ్రాసినపుడు పల్నాడులో అక్కడక్కడ చెరువులక్రింద ఉండేమాగాణి మినహా తక్కిన దంతా వర్షాధారమైన మెట్టభూమి. ఈనాడు పలనాడు పాడిపంటల బంగారు తల్లి. శివయ్యగారు దీవించినట్లుగా నాగార్జునసాగర్ నీళ్ళతో పలనాడు నిజంగా వెలలేని మాగాణి! పలనాటి వీరులకు జోహార్లు! పులుపుల శివయ్యగారికి జోహార్లు!

దశాబ్దాలతరబడి ఈ బాలడ్ ని లయబద్ధంగా పాడుకుని పరవశించిపోవటం, దీని సాహితీ విలువలను గురించి ఔన్నత్యాన్ని గురించి మిత్రులతో చర్చించుకోవటమే కానీ దీనిమీద వ్రాయాలనే తలంపు ఇప్పటిదాకా ఎప్పుడూ రాలేదు. 2010 పులుపుల శివయ్యగారి శతజయంతి సంవత్సరం. ఈ వ్యాసం ద్వారా వారికి నివాళులర్పించటం నా అదృష్టంగా భావిస్తున్నాను.

## 'Dance Traditions of Andhra' by Dr. Arudra

**(Foreword by Dr. Padma Subrahmanyam)**

Each region of Bharat is a limb of Bharatmata and is as beautiful and relevant for the unified well being of our nation. The composite heritage of all our states is our invaluable wealth and here is a book that lights up the scenario of cultural tradition of Andhra Pradesh and its reflected glory in adjacent regions. Dr. Arudra in this book, Dance Traditions of Andhra, gives a torrential elaboration of the subject and makes the scholastic work as interesting as the flashback scenes in Indian films of great quality. In the tradition Dr. Arudra traces the origin of the sons of Andhra from Vedic Mythology as well as the evolution of the concept of Devadasi from the idea of tribal mother which originated from Atharva Veda. It is interesting to read that the word "ma" as a measure of land (which is still in use in Tamilnadu) is connected to "ma", tribal mother who distributes the land to various groups of cultivation. The list of castes and tribes in Andhra Pradesh is another proof for the socio-cultural aspect of the region. The Devadasis of Andhra were referred to differently in different regions. Dr. Arudra connects the universally known "Shamanism" with the lady priests conducting the "Rangam ekkadam" (mounting the forum) which he translates into Tamil as Arangetram. The women priests of Andhra Pradesh are variedly referred to as Saani, Basvi, Jogini, Matangakanya, Parvati, and Dr. Arudra rightly out that there are many dance oriented castes in South India. But, the author says that from inscriptions and literary evidence, the word Devadasi is absent. Dr. Arudra's derivation of the terms Saani and Bhogini of Bharata's Natya Sastra reveals the historic connectivity running backwards to a few thousands of years with the cultural life of Andhra Pradesh.

Dr. Arudra's eminence as historian of Telugu literature is transparent throughout the book giving innumerable primary and secondary literary

references, to take the reader into the cultural vista of bygone centuries. He retraces the times of Pre-Christian Era of the Satavahanas and throws light on the social status of artistes. The connection between the terms ‘Kootu’ of Tamil, Malayalam and Kannada, the ‘Kootu dances’ of Telugu, makes it all an interesting revelation of the genetic relationship among the present day linguistic regions.

The technical evolution of dance art from the days of Natya Sastra to the days of Jayapasenapati, when the Nrtta Ratnavali was written (around 1253 AD), shows the simultaneous presence of Marga and Desi elements in Andhra Pradesh. Marga is the path shown by Bharat Muni and it connects the whole Sub-Continent or rather the entire Asian Continent. Desi is the regional interpretation coupled with spontaneous creativity born of local inherited taste in thought, word and action. Behavioral traditions pertain to Desi. Jayapasenapati’s Nrtta Ratnavali is a treasure-house of contemporaneous dance tradition. Poet Srinatha’s Bhimeswara Puranam which describes the dances that were performed in the Bhimeswara Swami Temple of Draksharamam is also dealt with. Historic references like 16 categories of celestial dancers having individual flats in sixteen streets reveal the importance that the dancers enjoyed in the Hindu society. This shows that even after a lapse of three centuries after Rajaraja Chola’s reign, who maintained 400 dancers and 240 musicians to perform in the Brihadeeswara temple in Thanjavur, the socio-religious-cultural commitment to patronize dancers with endowment to their habitat, continued in the whole of Hindu Rajya. Srinatha (1385-1485) was a roaming poetic scholar and hence was a repository of 100 years of history of the region.

Dr. Arudra says that during the time of Srinatha, “the dancers were probably called ‘Karnatakamu’. Till 19th century the word Karnataka connoted Indian dance and music”. Dr. Arudra quotes C.P. Brown in his English-Telugu dictionary and says that ‘Karnataka Melam’ means native music or a Hindu Group. Srinatha’s period was 14th and 15th centuries, when Vijayanagara Dynasty was reigning supreme. I have written in my book ‘Natya Sastra and National Unity’ that it was after the Vijayanagara Prince Kampana Udayar’s putting an end to the Sultanate of Madurai, after half a century of Islamic rule, that all the temples were reopened. Kampana gave a new impetus to Hindu arts and revived dance and music in temples. From his time anything came to be referred to, in Tamil as ‘Karnatakam’. South Indian Classical music is even now referred to as Karnataka Sangeetham – thanks to the resurrection of the Hindu culture by the Prince from Karnataka. Srinatha’s reference to Karnatakamu of Andhra only makes it obvious that the basic culture of India is beyond linguistic barriers of today. Dancers from Andhra were taken to Puri Jagannath temple by king Kapileswara Gajapati of Orissa, when he conquered Telangana in the 15th century. Padmavati, the dancer-wife of saint Poet Jayadeva, was herself from the Telangana region. Arudra has also given the names of the great dancers of that period.

A very valuable contribution of Dr. Arudra is the authentic description of the Desi dances of medieval period based on literary sources. Almost all of them are obsolete except for a few and attempts have been made to reconstruct these by some contemporary Gurus like late Nataraja Ramakrishna. This chapter is sure to inspire more researchers to reconstruct some of these interesting forms. Dr. Arudra dwells in details about the female impersonation in traditional theatre like Yakshagana, Bhagavata Mela and others. He has rightly dealt with them on the basis of Telugu language and not on the present demarcation of the Southern states. Details regarding the contribution of Narayana Theertha and Siddhendra Yogi are elaborated, throwing light on the period, with trans-regional artistic values, based on the Hindu faith. The link that Andhra Natyam has with Melattur Bhagavata Mela, which owes not only to Venkatarama Sastri, but also to Narayana Theertha for its theoretical presentation and Narasimha cult, establishes a pan-peninsular ambience. In the early 18th century, Gulam Muhammaed Ali Khan, Nawab of Banganapalli, patronize the Kuchipudi Artistes and proved the healthy mutual respect that Hindus and Muslims shared. Dr. Arudra gives an impressive list of Nataka compositions of that era.

Dr. Arudra has not left even the Adavu technique and its classification based on works of authors from Andhra and Thanjavur in Tamilnadu. While the format for all Yakshaganas are similar, the technique of dance also had a lot in common. Dr. Arudra derives the term Adavu from Telugu language. He says….”Adavu – a Telugu term for ‘Adugu’ meaning a foot. In certain Telugu words the last syllable ‘gu’ is changed into ‘vu’ and the previous vowel ‘u’ changes into ‘a’. For example Todugu - Todavu, Podugu - Podavu; similarly Adugu - Adavu”. It is interesting to add that the term Adavu is pan-south Indian and even more. The term is used in Tamilnadu, Karnataka and also in the martial arts of Kerala. The term is still prevalent in Srilanka among

the Tamils as well as among the Sinhalese in their Kandyan dance. Perhaps the Sanskrit word ‘Aatana’, meaning movement gave birth to this vitally significant Desi term Adavu for dance of South. Dr. Arudra has not only dealt with Bhagavatha Melam, but also the origin, development and format of the musical numbers of traditional Bharatanatyam. He has included delectable information in the book ranging from the ritualistic to the comic element in Andhra Sampradaya. The folk elements are not neglected either. To quote the author, ”Dance is ethnic when it is explicitly linked to the ethnic groups of socio-cultural traditions. It is folk when it is a community expression. Categorizations of dance are not clear-cut, but such distinction between “art”, “folk” and “primitive” merely serve the elitist class structure which insists upon them. Classification should not be an end in “itself”. With the above view of the artistic traditions of Andhra, Dr. Arudra has impregnated every paragraph of this medium sized book with information in every sentence. It is almost like a sutra, brief yet vast, in the subject it deals with. For a proverbial knowledge seeker like me, it has been an experience of receiving the bountiful benevolence of the author, who has been a colossus in the field of literature and its history. It is a privilege for me to have been asked by yet another scholarly half of Dr. Arudra, his beloved wife, Smt. Ramalakshmi Arudra, to edit these notes of her husband and write a foreword for this significant work of his. I have only made an attempt to align the chapters, to enable the reader to have a response in-between the torrential flow of information. Dr. Arudra was a dear friend of my father, film director K. Subrahmanyam and also my eldest brother V. Balakrishnan. He had written Telugu lyrics for their films. When I convened the first Natya Kala Conference at Sri Krishna Gana Sabha, he attended every session and that kindled his taking interest in dance activity and allied research. In his speeches he was magnanimous to refer to me as “Deeksha Guru”, which is characteristic of true scholarship. I worked with him in his project of “Hasta Lakshana Pada”, wherein he composed a song for each of the hastas, based on the vinyogas or usages as detailed in the Abhinaya Darpana. I composed music and choreographed them; though the lyrics are already published, the audio and video recordings are yet to take off.

It is with great sense of humility and pride that I have associated myself with the present work like the squirrel in the Ramayana. I bow before the glory of Andhra and the erudition of Dr. Arudra and dwell in the thought of our composite heritage. I am sure the true seeker of knowledge will benefit by this work – thanks to the untiring efforts of Smt. Ramalakshmi Arudra and also the selfless service of Sri. V.A.K. Ranaga Rao, the dance scholar.

(This book was based on unpublished work of Dr. Arudra who left this world in 4 June 1998).


**Simhadri M Gupta MD**

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations




తెలుగు కళా సమితి (న్యూ జెర్సీ) దీపావళి సంబరాల చిత్ర మాలిక – మరిన్ని చిత్రాల కోసం మరియు దీపావళి సంబరాల సందర్భం గా నిర్వహించిన పోటీల విజేతల వివరాలకు అంతర్జాలం లో http://www.tfasnj.org/ గొలుసు ను సందర్శించండి.

SIDDHENDRA

KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

**************************************************************************************

*Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time